

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 20 ఆగస్టు 2025

పేజీలు 13




## రూ.కోట్లు.. దొంగ బిల్లులతో దోచేశాడు !!

- పంచాయతీ ఆదాయానికి భారీగా
- తల పట్టుకుంటున్న తాజా కార్యదర్శి
- రెండుసార్లు పన్ను కట్టలేక బిత్తరపోయి వ్యాపారస్తుల బిక్క మొహం
- నేడో, రేపో జిల్లా కలెక్టర్ కు, పంచాయతీ అధికారికి మోసాలపై ఫిర్యాదుకు సన్నద్ధం
- ఇది మాజీ కార్యదర్శి అశ్వర్థ నారాయణ అవినీతి లీలలు...

మిగతా 4లో







## హౌసింగ్ ఏఈ అవినీతి బాగోతం..

**పదోన్నతిపై ఇతర మండలానికి బదిలీ**

**ఒకే ఇంటికి రెండు మూడు బిల్లులతో భారీ అవినీతి**

**గత వైకాపా ప్రభుత్వంలో అడ్డు అదుపు లేని వ్యవహారం**

మిగతా 8లో

## అనంతలో గంజాయి చాక్లెట్ల కలకలం..

**అనంతపురంలో గత కొన్ని రోజులగా గంజాయి చాక్లెట్ల విక్రయాలు కొనసాగిస్తున్న డ్రగ్స్ ముఠా**



గంజాయి మత్తులో విద్యార్థులు.

మిగతా 2లో









## కల్యం బాలమేధావి పాఠశాల కరస్పాండెంట్ ఎం.వన్నూరు స్వామి దంపతులకు సన్మానం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని కల్యం బాలమేధవి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు శ్రావణమాసం సందర్భంగా మండలంలో ప్రసిద్దిగాంచిన మురడి ఆంజనేయస్వామి ఆలయంలో సేవకు తమ విద్యార్థులు వెళ్లిన నేపథ్యంలో తమ యాజమాన్యం ఎం. వన్నూరుస్వామి దంపతులకు ఆలయ ఈవో నరసింహారెడ్డి, ఎంపీటీసీ తలారి గంగాధర్ ఆలయ అర్చకులు రామాంజనేయులు, పవన్ ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యంను ఘనంగా పూలమాలవేసి శాలువాతో దంపతులను సత్కరించారు... ఈ సందర్భంగా వన్నూరు స్వామి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు సేవకు ప్రతిరూపంగా తమను సన్మానించడం ఎంతో ఆనందదాయక విషయమని మురడి గ్రామ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పరంధామయ్య, తెదేపా నాయకులు డీలర్ చన్న వీర , నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పింఛన్ పథకం.. (ఎన్ పి ఎస్) వాత్సల్య పథకం...

### పిల్లల భవితకు భరోసా పై అవగాహన కార్యక్రమం



శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామం నందు ఆంజనేయ స్వామి దేవస్థానంలో త్రివేణి గ్రామైక్య సంఘం మహిళా సంఘ సభ్యురాళ్ల అధ్యక్షతన వార్షిక మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి గ్రామైక్య సంఘం లీడర్లు సీసీ నాగార్జున, బ్యాంక్ ఏజెంట్ కామయ్య, అనిమేటర్ రామలింగ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని మహిళా సంఘ సభ్యులు ఎవరు బయట మైక్రో ఫైనాన్స్ తదితర బ్యాంకుల యందు లోన్స్ తీసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వెలుగు సంఘాల యందు ఉండే రుణాలు తీసుకోవాలని మహిళా సంఘ సభ్యులు ఆర్థికంగా బలపడి సాధికారతను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘ సభ్యులంతా కలిసి తమ పొదుపు లావాదేవీలను సక్రమంగా నిర్వర్తించుకోవాలని ఉన్నతి శ్రీనిధి బ్యాంక్ లింకేజ్ తదితర ప్రభుత్వ పథకాలను ప్రతి మహిళా సంఘ సభ్యులు విరివిగా ఉపయోగించుకొని ప్రభుత్వ పథకాలను సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లల భవితకు భరోసాగా ఎన్ పి ఎస్ వాత్సల్య పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు 60 ఏళ్ల తర్వాత భవిష్యత్ గురించి ఆలోచించడం ఇప్పుడు అవసరం ఇందు కోసమే ప్రభుత్వం ఎన్పీఎస్ వాత్సల్య పథకం అమల్లోనికి తీసుకురావడం జరిగిందన్నారు. 18 ఏళ్ల లోపున బాల బాలికల తల్లిదండ్రులు సంరక్షకులు ఈ ఖాతాను ప్రారంభించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘ సభ్యురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూఏ పరీక్షా ఫలితాలు విడుదల..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిధిలో నిర్వహించిన పరీక్షలు బీ.ఫార్మసీ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 19) అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలు, ఫార్మా.డి. మూడవ సంవత్సరం (ఆర్ 17) రెగ్యులర్ మరియు సప్లిమెంటరీ, బి బి ఏ ఒకటవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 24) రెగ్యులర్, బీబీఏ ఒకటవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 24) సప్లిమెంటరీ ఫలితాలు, ఎమ్మెస్సీ నాలుగవ సెమిస్టర్ (ఆర్ 21) రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్, అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఎం. అంకారావు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం జేఎన్టీయూఏ వెబ్ సైట్ ను సంప్రదించాలని తెలిపారు.

## అనంతలో గంజాయి చాక్లెట్ల కలకలం..

### అనంతపురంలో గత కొన్ని రోజులుగా గంజాయి చాక్లెట్ల విక్రయాలు కొనసాగిస్తున్న డ్రగ్స్ ముఠా

### గంజాయి మత్తులో విద్యార్థులు.



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఆరవ తరగతి నుంచే గంజాయి సేవిస్తూ తమ బంగారు భవిష్యత్తును పోగొట్టుకుంటున్నారు అనంతపురం నగరంలోని మొదటి రోడ్ లోని ప్రభుత్వ పాఠశాలలో సుమారు 20 మంది విద్యార్థులు గంజాయిని సేవిస్తూ పెడదోవ పడుతున్నారు. కలెక్టర్ ఆఫీస్ సమీపంలోని మున్సిపల్ హై స్కూల్ లో విద్యార్థులు గంజాయిని సేవిస్తూ, ప్రతిరోజు తోటి విద్యార్థులతో గొడవపడుతూ ఉపాధ్యాయులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. ముఖ్యంగా వీరికి గంజాయి ఎక్కడి నుంచి వస్తుంది అనే విషయంపై లోతుగా పరిశీలన,చేయాల్సిన అవసరం గట్టి, నిఘా ఏర్పాటు చేయాల్సింది. అనంతపురం పాతూరులోని ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు విద్యార్థులు, గోడదూకి బయటకు వచ్చి సిగరెట్లు తాగుతూ ఎంజాయ్ చేస్తూ చుట్టుపక్కల ఉన్నవారికి ఇబ్బందులు కలిగిస్తున్నారు. ముఖ్యంగా వీరికి గంజాయి విక్రయాలు నగరంలో పలుచోట్ల నుంచి వచ్చిన ఏజెంట్లు 50 రూపాయల నుంచి 200 రూపాయల వరకు చాక్లెట్ల రూపంలో సిగరెట్ల రూపంలో విక్రయిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా గుంతకల్లు నుంచి రైల్ల ద్వారా అనంతపురంకి వచ్చి టీవీ టవర్ సమీపంలోనూ, బుడ్డప్ప నగర్ ఏరియాలోను, రాణి నగర్ వినాయక నగర్ సమీపంలో ఉన్న ఏజెంట్లకు అమ్మి వారి ద్వారా విద్యార్థులకు, గంజాయిని, అమ్ముతున్నట్లు సమాచారం. అర్ధరాత్రి సినిమా వదిలిన తర్వాత ఈ విద్యార్థులు గంజాయి మత్తులో, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని హోటల్ కి వెళ్లి అక్కడ ప్రతి రోజు అడ్డు వచ్చిన వారిని తీవ్రంగా కొట్టి, ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితులలో ఇబ్బం దులు పెడుతున్న పరిస్థితి.. అనంతపురం నగరంలో చోటుచేసుకుంది. రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే పట్టాల మీదుగా గోడల వద్ద ఏజెంట్లు ఈ విద్యార్థులకు గంజాయి అమ్ముతున్నట్లు పక్కా సమాచారం. నగరంలో సుమారు 20 మంది ఏజెంట్లు గంజాయి విక్రయాలను కొనసాగిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న ట్లు సమాచారం. పూర్తిస్థాయిలో పోలీసులు అధికారులు ప్రతి స్కూలును సందర్శించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, ఆల్రెడీ గంజాయ్ మత్తుకు అలవాటు పడిన విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తే విద్యార్థుల జీవితాలు మెరుగుపడే అవకాశం ఉంది. పూర్తిస్థాయిలో అధికారులు చొరవ చూపి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని గంజాయి సేవిస్తున్న తల్లిదండ్రులు కోరుకుంటున్న పరిస్థితి.

## సిపిఐ రాష్ట్ర మహాసభలు పోస్టర్ల విడుదల...



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రం యందు, సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ ఒంగోలు పట్టణం యందు రాష్ట్ర మహాసభలు సందర్భంగా ఆగస్టు 20 నుండి 25 వరకు జరుగు రాష్ట్ర మహాసభలుపోస్టర్లు, మంగళవారం కూడేరులో విడుదల చేశారు, ఈ కార్యక్రమంలో ఉరవకొండ నియోజక వర్గం కార్యదర్శి జె.మల్లికార్జున, కూడేరు మండల కార్యదర్శి బి నాగేంద్రలు, మాట్లాడుతూ మండలము నుండి భారీ సంఖ్యలో సి.పి.ఐ. నాయకులు కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి అరవకూరు మలరాయుడు, మండల రైతు సంఘం కార్యదర్శి టి.రమణ, మండల కార్యవర్గ సభ్యులు ముట్టాల శ్రీరాములు, వెంకటేశు, కాసిం పీరా,శాఖ కార్యదర్శి ధనరాజు, మండల నాయకురాలు నారాయణమ్మ, నల్లమ్మ,అసిత్తమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ సహాయఅధికారికి శుభాకాంక్షలు తెలిపిన సచివాలయ ఉద్యోగ సంఘం నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సాంఘిక సంక్షేమ శాఖ సహాయ అనంతపురం డివిజన్ ఇంచార్జ్ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాములునాయక్‌ను మంగళవారం ఆయన ఛాంబర్‌లో సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాములు నాయక్ కు పుష్ప గుచ్చాలు అందజేసి.. శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు వరప్రసాద్, మహేష్, శివశంకర్, షణ్ముఖ రెడ్డి, నారాయణస్వామి, కిరణ్ కుమార్ రెడ్డి, శివ, వెంకటరామిరెడ్డి, కన్నయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

## కంబదూరులో శ్రీ నందీశ్వర డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్స్ ప్రారంభం



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రంలో శ్రీ నందీశ్వర డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్స్ ప్రారంభించారు. మా ప్రత్యేకతలు పాత డ్రిప్ పైపులు కొనుగోలు చేసి ఇక్కడే కొత్త డ్రిప్ పైపులు తయారుచేసి ఇవ్వబడును. కొత్త డ్రిప్ పైపులు రైతులకు సరసమైన ధరలకే అమ్మబడును. మా వద్ద మంచి నాణ్యతమైన శ్రీ నందీశ్వర డ్రిప్ పైపులు దొరుకును. రైతులకు సరసమైన ధరలకే డ్రిప్ పైపులు ఇక్కడే తయారు చేసి ఇవ్వబడును. అనంతపురం జిల్లా కంబదూరు మండల కేంద్రంలో పావగోడ రోడ్డు పాత పెట్రోల్ బంక్ ఎదురుగా పాత రైస్ మిల్ లో శ్రీ నందీశ్వర డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్స్ ప్రారంభించబడినది. కావున డ్రిప్ పైపులు అవసరమైన రైతులు పాత డ్రిప్ పైపులను వారికి అందజేసి ఇక్కడే తయారు చేస్తున్న నాణ్యమైన శ్రీ నందీశ్వర డ్రిప్ పైపులను రైతులకు సరసమైన ధరలకే అందుబాటులో ఉన్నాయి. డ్రిప్ పైపులు అవసరం అయిన రైతులు ఎన్. రామ్మోహన్ సెల్ నెంబర్: 9515035754, ఎన్. శివన్న సెల్ నెంబర్ 9553832635, బి చంద్రశేఖర్ సెల్ నెంబర్ 6304188014 సంప్రదించాలన్నారు.

## కన్నెపల్లి రోడ్డులో కరెంట్ తీగలు పడి ట్రాఫిక్‌కు అంతరాయం

### సకాలంలో స్పందించిన విద్యుత్ అధికారులు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక కన్నెపల్లి రోడ్డు నందు ఉదయం కరెంట్ తీగలు గాలి వాన కొమ్ములు తగులుకొని కరెంట్ వైర్లు పడిపోయాయి, అక్కడ ఉన్న బాల తోట దగ్గర ఉన్న రైతులు సకాలములో స్పందించి చరవాణిలో విద్యుత్ సిబ్బందికి విషయం తెలియచేసారు, విద్యుత్ సిబ్బంది సకాలంలో వచ్చి అక్కడ సమస్యను చూసి కరెంట్ వైర్లను తీసి వేసి ఎలాంటి ప్రమాదం జరగకుండా సమస్యను ఇబ్బందులు లేకుండా చేశారు. రైతులు సకాలంలో స్పందించిన విద్యుత్ లైన్ మ్యాన్ జ్వాలా స్వామి సిబ్బందికి అక్కడ ఉన్న అందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఆ రోడ్డులో వెళుతున్న ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు, కూలీలు, ఆర్ టీ సి బస్సులు, ద్విచక్ర వాహనం దారులు, ఆటో వాళ్ళు ఊపిరి పీల్చుకొన్నారు.



## నేటి నుంచి బీబీ జైనబ్బీ ఉరుసు ఉత్సవాలు

### 20న (నేడు) గంధం

### 21వ తేదీ ఉరుసు, 22న జియారత్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలో హిందూ, ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచే పాక్ దామన్ హజరత్ సయ్యదున్నిసా బీబీ జైనబ్బి అమ్మవారి ఉరుసు ఉత్సవాలు నేటినుంచి జరగనున్నాయి. ఉత్సవాలు నేటి నుంచి ( ఆగస్టు 20వ తేదీన ) ప్రారంభమై మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించేందుకు దర్గా కమిటీ ప్రెసిడెంట్ హూతూరు భాష, కార్యదర్శి జి ఎం ఎస్ షాకీర్, ఉపాధ్యక్షులు బ్యాళ్ళ ప్రసాద్, ట్రెజరర్ జండా జిలాన్ భాష, టీం మేనేజర్ బళ్లారి సాదిక్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేడు 20వ తేదీ బుధవారం గంధం, 21వ తేదీ గురువారం ఉరుసు, 22వ తేదీ శుక్రవారం జియారత్ నిర్వహించనున్నారు. నేటి సాయంత్రం 6 గంటలకు గంధం మహోత్సవం కీర్తిశేషులు అల్లప్ప రెడ్డి ఇంటి నుంచి బయలుదేరి పాత బజార్ కీర్తిశేషులు హుస్సేన్ పీరా సాబ్ ఇంటి వద్ద చేప దేవుని గుడి నుంచి మేళ తాళాలు, తాషా వాయిద్యాలతో పట్టణ పురవీధుల వెంబడి భక్తజన సందోహం నడుమ వైభవంగా దర్గాకు చేరును. ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకొని దర్గా ప్రాంగణం రంగురంగుల విద్యుత్తు దీపకాంతులతో విరాజిల్లుతోంది. అమ్మవారి దర్గా నుంచి పాత బస్టాండ్ వరకు విద్యుత్తు దీపాలతో ఏర్పాటు చేసిన స్వాగత తోరణాలు చూపరులను కనువిందు చేస్తున్నాయి. భక్తుల కాలక్షేపం కోసం దర్గా కమిటీ ఆగస్టు 21, 22 తేదీలలో రాత్రి 9 గంటల నుంచి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప ఖవ్వాలీ పోటీలు నిర్వహించనున్నారు. దర్గా కమిటీ నిర్వాహకులు ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు దగ్గరుండి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.






# పంపింగ్ మోటార్ల దొంగలు ఎవరబ్బా..?

**సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో కొన్ని లక్షలు విలువ చేసే పంపింగ్ మోటర్లు మాయం**

**సిబ్బంది, ఇద్దరు వాచ్ మెన్ లు ఉన్నా కూడా మోటర్లు మాయమవడంతో ఎన్నో అనుమానాలు**

**పోలీసులకు ఫిర్యాదు చేసి చేతులు దులుపుకున్న మున్సిపల్ అధికారులు**

**దొంగతనం జరిగి నెల రోజుల పైనే అయినా కనిపించని దొంగల ఆచూకీ**

**ప్రస్తుతం ఇప్పుడున్నది కూడా పనిచేయకపోతే నీటి పంపింగ్ పరిస్థితి ఏమిటి, ప్రజలకు నీరు ఎలా ?**

**దొంగలు ఎవరో ఇంకా ఎన్ని రోజులు వేచి చూడాలో...?**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అక్కడ ఉన్నవి కొన్ని లక్షలు విలువ చేసే వస్తువులు. అక్కడ నిత్యం ఎంతోమంది సిబ్బంది విధుల నిర్వహణ. ప్రత్యేకంగా రాత్రిపూట ఇద్దరు వాచ్ మెన్ లు కేటాయింపు. అయినా కూడా లక్షలు విలువచేసే నీటి పంపింగ్ మోటర్లు మాయమయ్యాయి. అవి కూడా చిన్నవి కావండోయ్ వాటిని ఎత్తాలంటే ఎంతో బరువు ఎంతోమంది అవసరం కూడాను. అంతేకాకుండా వాటిని తీసుకెళ్లాలంటే మనుషులతో అసలు సాధ్యం కాదు. ఒక పెద్ద వాహనము ఎంతో మంది వ్యక్తులు కలిస్తే తప్ప సాధ్యం కాదు. అయినా అవి మాయమవడంతో ప్రజల నుంచి ఎన్నో పుకార్లు వినిపిస్తున్నాయి.

**దొంగలను పట్టుకోండి చూద్దాం :** గుంతకల్ పట్టణంలోని జి. కొట్టాల రోడ్డుకు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఉంది. అక్కడ ఎన్నో లక్షలు విలువ చేసే నీటి పంపి మోటర్లు, పంపుసెట్లు ఉన్నాయి. అక్కడ దాదాపు 35 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. రాత్రి సమయంలో అయితే సిఫ్ట వారీగా ఇద్దరు వాచ్మెన్లు కూడా ఉంటున్నారు. అంతేకాకుండా ప్రత్యేకంగా వాటిని చూసుకోవడానికి ఒక ఇన్చార్జ్ కూడా ఉంటారు. వీరందరూ అక్కడ విధులు నిర్వహిస్తూ ఉన్నా గత నెల రోజుల కిందట 240 హెచ్ పి, 75 హెచ్ పి పంపింగ్ మోటర్లు మాయమయ్యాయి. వాటిని గమనించిన మున్సిపల్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసి చేతులు దులుపుకున్నారు. మోటర్లు ఎంతో బరువు గలవి వాటిని ఎత్తాలంటే ఒకరిద్దరితో కాదు. వాటిని ఇతర ప్రాంతాలకు తరలించాలంటే చిన్న చిన్న వాహనాలతో అసలు కాదు. అలా ఉన్నా కూడా వాటిని ఎవరో దొంగతనం చేశారు. అక్కడ అంత మంది సిబ్బంది ఉన్నా అసలు దొంగతనం ఎలా జరిగింది. వాటిని దొంగలించింది ఎవరు అనేది ప్రశ్నార్థకంగా మారింది. అక్కడ వాచ్ మెన్ లు ఉండటంతో మునిసిపల్ అధికారులు వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఇప్పటివరకు దొంగలేవరో ఇంకా తేలలేదు. వాటిని దొంగలించింది ఇంటి దొంగలా లేక బయట వ్యక్తుల అన్నది పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. వాటిని దొంగలించింది ఎవరన్నది తెలియాలంటే కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

**మా సిబ్బంది మీద విచారణ చేయమని చెప్పాము - షబానా, మున్సిపల్ డిఈ గుంతకల్లు :** మోటర్ల దొంగతనంకి సంబంధించి మా సిబ్బంది పైన పూర్తిగా విచారణ చేయమని పోలీసులకు తెలిపాం. ఇద్దరు సిబ్బందిపై అనుమానంతో ఆఫీసుకు రాకుండా ఆబ్సెంట్ వేస్తున్నాం. ప్రస్తుతం అక్కడ సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశాం.

## సైబర్ వలలో వ్యాపారి

**రూ.15 లక్షలు స్వాహా చేసిన సైబర్ నేరగాళ్లు**

**లబోదిబోమంటూ వ్యాపారి పోలీసులను ఆశ్రయం. పోలీసులు కేసు నమోదు విచారణ**




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలోని గుల్జారిపేటలో నివాసముండే కొండయ్య( 50) మేడా పెట్రోల్ బంక్ సమీపంలోని హెచ్డిఎఫ్సి బ్యాంకులో 15 లక్షల డిపాజిట్ చేశాడు. ఈనెల 4వ తేదీన డిపాజిట్ మెచ్యూర్ అవుతుంది. అయితే 15వ తేదీ వరుసగా మూడు రోజుల సెలవులు రావడంతో తన మొబైల్ కు మూడు అకౌంట్ల కు తన అకౌంట్ ద్వారా డబ్బులు వెళ్ళాయని, 15 లక్షలు వెళ్ళిపోయినట్లు మెసేజ్లు వచ్చాయి. చేసేది ఏమి లేక, లబోదిబో ఇవ్వమంటూ, పోలీసులను ఆశ్రయించాడు రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సమాచారం.

## బెలుగుప్ప మండలంలో భారీ వర్షాలతో నేల కూలిన మిద్దెలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలో గత కొద్దిరోజులుగా వర్షాలు కురవడంతో మండలంలోని బెలుగుప్ప గ్రామంలో ఒకటి, ఆవులన్న గ్రామంలో మూడు మిద్దెలు నేలకూలడం జరిగింది. అలాగే చెరువులు నీటితో నిండాయి, కొన్ని పొలాలు నీట మునగాయి. భారీ వర్షాలతో ఇల్లు కోల్పోయిన లబ్ధిదారులు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించాలని అధికారులను విన్నవించుకోవడం జరిగింది.

## పోయిందనుకున్న గొలుసు అందజేత

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సోమవారం రాత్రి 8 గంటలప్పుడు కసాపురం దేవాలయమునకు దర్శనార్థము బళ్లారికి చెందిన దానాంజనేయులు మరియు వారి భార్య కూతురుతో దర్శనానికి వచ్చి ఉండగా కూతురికి సంబంధించిన సుమారు 15 గ్రాములు కలిగిన బంగారు చైను జారి పడి పోయినదని, కసాపురం ఎస్సై టి పి వెంకటస్వామికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా వెంటనే కానిస్టేబుల్ ఓబులేసును అప్రమత్తం చేసి, సీసీ ఫుటేజ్ లో అజ్ఞాత భక్తురాలు చైన్ తీసుకుని కేసరి సదనం వైపు వెళ్లడం గమనించి కొంతమంది కసాపురం గ్రామస్తులతో వెళ్లి ఆమె నుండి చైను రికవరీ చేసి ఫిర్యాదుదారులకు అందించడం జరిగినది. వారు కసాపురం పోలీసులకు మరియు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి బోల్తా పడ్డ లారి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి వక్కతో వస్తున్న వక్కలారీ బోల్తాబడ్డ సంఘటన మండల పరిధిలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. బెంగళూరు నుంచి ఉత్తరప్రదేశ్ వైపు వెళ్లేందుకు వక్కలారీ వస్తుండగా తెల్లవారుజామున కుందుర్పి నుండి నాగేపల్లి గేటు వైపు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి కుందుర్పి - మలయనూరు మార్గ మధ్యంలో నిజవల్లి గేటు వద్ద బోల్తా పడింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎరువుల కర్మాగారాలను పరిశీలించిన తహశీల్దార్ శేషారెడ్డి, ఏఓ అన్వేష్ కుమార్



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని సీ.బండమీదపల్లిలోని స్వర్ణభూమి ఫర్టిలైజర్స్,లోలూరు క్రాసులోని భాస్కర్ ఫర్టిలైజర్స్ ఎరువుల కర్మాగారాలను జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు మండల అధికారులు తనికీ చేశారు.తహశీల్దార్ శేషారెడ్డి, మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ ,సివిల్ సప్లయస్ డిప్యూటీ తహసీల్దార్ చంద్రకళ,పోలీస్ సిబ్బంది భాషా ఈ తనీఖీలో పాల్గొన్నారు. యూరియా నిల్వలపై రికార్డులను వారు పరిశీలించడం జరిగింది.

## కాలువపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లికి బోనాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయములో బోనాలు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కాలువ పల్లి గ్రామంలో వెలిసిన శ్రీ పెద్దమ్మతల్లికి బోనాలు ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో నిర్వహించడం జరుగుతుంది. శ్రావణమాసం అంతా ప్రతి మంగళ వారం బోనాల కార్యక్రమం నిర్వహిస్తారు. కార్యక్రమంలో భాగంగా చివరి మంగళవారం కావడంతో ప్రతి ఇంటి నుండి మధ్యాహ్నం 4 గంటల నుంచి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో వాయిద్యాలతో బోనాలు తీసుకురావడం తీసుకువచ్చి, బోనాలు లో తీసుకొచ్చిన ప్రసాదం దేవాలయం ముందర రాసిగా పోసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో దేవాలయం ఆవరణంలో పండుగ వాతావరణం కనిపించింది. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాల వివరాలను సేకరించండి

**మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా కురిసిన అధిక వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను గుర్తించి, నష్టపోయిన రైతు వివరాల జాబితాను సిద్ధం చేయాలని రైతు సేవా సిబ్బందికి ఏవో రామకృష్ణుడు సూచించారు. మంగళవారం మండలంలోని మోపిడి గ్రామంలో ఏఓ రామకృష్ణుడు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులను సమావేశపరిచి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు సాగుచేసిన పంట వివరాలను ఈ పంటలో నమోదు చేసేందుకు వేగవంతమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి తెలిపారు. క్షేత్రస్థాయిలో సాగుచేసిన వేరుశెనగ పంట పొలాలను పరిశీలించారు. ప్రస్తుతం వేరుశనగలో జింక్, ఐరన్ లోపం ఉన్నందున ఈ ధాతు లోపానికి జింక్ సల్ఫేర్, ఐరన్ సల్ఫేట్ పిచికారి చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటనారాయణ, ఎంపీఈఓ శ్యామల, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విరబూసిన బ్రహ్మ కమలం



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బిక్కి నాగలక్ష్మి, హరి ఇంట్లో శ్రావణమాసంలో ఎంతో అదృష్టంగా, శుభ సూచికగా హిందూ సంప్రదాయం ప్రకారం పరిగణించే బ్రాహ్మణ కమలం పువ్వులు విరబూసినాయి. ఈ పువ్వులను చూడడానికి తండోపతండాలుగా వస్తూ, కాలనీవాసులు ప్రత్యేకంగా ఈ పూలను చూసి తమ జన్మ ధన్యమైంది అంటూ కాలనీవాసులు పూజ పునస్కారాలు చేసి దైవభక్తి చాటుకున్నారు.

## నూతన వధూవరులను అశీర్వదించిన ఆలూరు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం చిన్నజలాలపురం గ్రామా నికి చెందిన వైసిపి జిల్లా అధికార ప్రతినిధి ఎన్వీ నారాయణ కుమారుడి రిసెప్షన్ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి హాజరయ్యారు.అనంతరం నవీన్ కుమార్ ,ఉమా శ్రావణి నూతన దంపతులను ఆయన ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి,నాయకులు శౌరిరెడ్డి, బొమ్మన భాస్కర్ రెడ్డి,దుద్దకుంట భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు చైన్ స్నాచర్ల అరెస్ట్..

### రిమాండ్‌కు తరలించిన పోలీసులు.

**వారి వద్ద నుంచి నాలుగు లక్షల లక్షల విలువచేసే బంగారం స్వాధీనం.**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో గత కొన్ని రోజులుగా గోలుసు దొంగతనాల కు పాల్పడుతున్న ఇద్దరినీ అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు మూడో పట్టణ సిఐ శాంతి లాల్ తెలియజేశారు. గతంలో అనంతపురం నగర శివారులోని నేషనల్ పార్క్ వద్ద ఒక మహిళ వెళుతూ ఉండగా స్కూటీలో గాలి తగ్గిందని ఆమె దిగి చూసినప్పుడు ఇద్దరు దొంగలు ఆమె వద్ద ఉన్న మెడలో బంగారం గొలుసును దొంగతనం చేసినట్లు ఫిర్యాదు స్వీకరించామని. కేసును విచారించగా ఇద్దరు దొంగలును అదుపులోకి తీసుకున్నామని, నేడు అరెస్టు చేసినట్లు తెలియజేశారు.



# దంచికొడుతున్న వర్షాలు

- చిరు వ్యాపారాల పరిస్థితి మరింత ఘోరం
- రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్లు నష్టం?
- వర్షాకాల భృతిని ప్రభుత్వం కల్పించాలి
- చేనేత వ్యవసాయ సంఘాల డిమాండ్

## పనులు లేక కుదేలైన చేనేత పరిశ్రమ

## భారీగా దెబ్బతిన్న వ్యవసాయ పంటలు

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ఎడతెరిపి లేకుండా దంచి కొడుతున్న వర్షాలు వల్ల జనజీవనం పూర్తిగా స్తంభించిపోతోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో భారీగా పంటలతో పాటు రెండో పెద్ద ఆదాయం వనరుగా ఉన్న చేనేత పరిశ్రమ పూర్తిగా కుదేలైంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వందల కోట్లలో అటు రైతులు ఇటు కార్మికులు నష్టపోతుండగా మరోవైపు చిరు వ్యాపారం సైతం వ్యాపారాలు లేక తల డిల్లిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పటికే వారం 10 రోజులుగా వర్షాలు కురుస్తుండగా మరో రెండు మూడు రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో సామాన్యుల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా మారింది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది రైతులు చేనేతలు అటు మగ్గం ద్వారా ఇటు సాగు చేసిన పంటల ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం చూపడంతో భారీ ఎత్తున నష్టాలను చవిచూడాల్సిన పరిస్థితి నేడు ఏర్పడుతోంది. తుఫాను ప్రభావం వల్ల గత పది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాల వల్ల రూ. 1000 కోట్లకు పైగా నష్టం వాటిల్లగా ముందు మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయా వర్గాలు పేర్కొంటున్నాయి.

### రైతుల్లో కొందరికి మోదం మరికొందరికి ఖేదం..

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల రైతుల్లో కొందరికి మోదం మరికొందరికి ఖేదం గా పరిణమించింది. అరటి, జామ, చీని వంటి పంటలకు మినహా మిగిలిన చిన్న తరహా వాణిజ్య పంటల ద్వారా రైతులు భారీగా నష్టపోతున్నారు. ప్రధానంగా టమోటా, వరి, మిరప, వేరుశనగ, కంది, చిక్కుడు, బీర వంటి రకరకాల పంటలు సాగుచేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల హెక్టార్లకు పైగా చిన్న తరహా వాణిజ్య పంటలు సాగు చేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. అదేవిధంగా కోస్తా విస్తారంగా వరి, తదితర పంటలు సాగు చేస్తుండగా రాయలసీమ లోనీ కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాలలో ఎక్కువగా వరి, వేరుశనగా, వివిధ కాయగూరల పంటలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం వల్ల పూత రాలిపోవడం పంట ఏపుగా పెరిగి దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో లక్షలాది ఎకరాల్లో సాగుచేసిన వివిధ పంటలు దిగుబడి లేక మరోవైపు బూడిద తెగలు సోకుతున్నట్లు రైతులు వాపోతున్నారు. అంతేకాక ప్రధానంగా వేరుశనగ పంట కోత దశలో ఉండగా వర్షాల వల్ల పంటలోని మోసులు పోతున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తద్వారా వ్యవసాయం ద్వారానే దాదాపు రూ.1000నుంచి రూ. 2500 కోట్లు దాకా నష్టం వాటిల్లి ప్రమాదం ఉందని వ్యవసాయ సంఘాలు గగ్గోలు పెడుతున్నాయి.

### కుదేలైన చేనేత పరిశ్రమ....

నిరంతరం కురుస్తున్న వర్షాభావం వల్ల చేనేత పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతోంది. వర్షాల వల్ల చీర తయారు చేసే పోగు మెత్తబడి చీర నేయడానికి అవకాశం ఉండదు. ఒకవేళ నేసిన చీర యొక్క రంగు మారి తెలుపు రంగులోకి వస్తుందని తద్వారా వ్యాపారస్తులు కొనుగోలు చేయడానికి ససేమిరా అనే పరిస్థితి ఉంటుంది. పట్టు చీరకు ఉపయోగించే జరి వర్షాలలో ఉపయోగించడం వల్ల పూర్తిగా తెల్లవారి చీర కూడా పుట్టిన మెత్తబడే పరిస్థితి ఉంటుంది. ఆగస్టు నెల ఏర్పడినప్పటి నుంచి ఇప్పటిదాకా చేనేతలకు వర్షాభావం వల్ల పనులు లేక చేతిలో చిల్లిగవ్వలేక ఆకలితో అలమటించే పరిస్థితి ఏర్పడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది మగ్గాలే ప్రధాన వృత్తిగా చేసుకుని జీవిస్తుండగా ఒక్క అనంత ఉమ్మడి జిల్లాలోని 20వేల మగ్గాలకు పైగా పనులు లేక మగ్గాలు చుట్టేసినట్లు కార్మికులు వాపోతున్నారు. దీంతో కార్మికులు కూలి రూపంలో రూ కోట్లాది రూపాయలు నష్టపోతున్నారు. వీరితోపాటు చిరు వ్యాపారులు సైతం వర్షాలకు వ్యాపారం చేసుకోలేక కొందరైతే పచ్చి సరుకును అమ్ముకోలేక తీవ్రంగా నష్టపోతున్నారు.

### వర్షాకాల బృతిని ప్రభుత్వం ఏర్పాటు చేయాలి..

వెంకటనారాయణ చేనేత కార్మిక సంఘం నాయకులు



గత తెలుగుదేశం ప్రభుత్వంలో వర్షాలు వచ్చే నాలుగు నెలల కాలం పాటు చేనేతలకు వర్షాకాల బృతిని కల్పించారని ప్రస్తుతం కూడా వాటిని కొనసా గించి చేనేతలను ఆదుకోవాలి. గతంలో వర్షాకాలం నాలుగు నెలలకు ప్రతి నెల రూ. 4000 చొప్పున అప్పటి టిడిపి ప్రభుత్వం ప్రకటించింది అని ఈసారి కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వాటిని కొనసాగించి ఆదుకోకపోతే పరిశ్రమ నిర్వీర్యమయ్యే పరిస్థితి ఏర్పడి ఆకలి బాధలతో అలమటించే ప్రమాదముంది. అదేవిధంగా రైతులకు కూడా నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.

---

కథనం 2 )



# రూ.కోట్లు.. దొంగ బిల్లులతో దోచేశాడు!

- పంచాయతీ ఆదాయానికి భారీగా
- తల పట్టుకుంటున్న తాజా కార్యదర్శి
- రెండుసార్లు పన్ను కట్టలేక బిత్తరపోయి వ్యాపారస్తుల బిక్క మొహం
- నేడో, రేపో జిల్లా కలెక్టర్ కు, పంచాయతీ అధికారికి మోసాలపై ఫిర్యాదుకు సన్నద్ధం
- ఇది మాజీ కార్యదర్శి అశ్వర్థ నారాయణ అవినీతి లీలలు...



శింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్: శింగనమల నియోజక వర్గం, నార్పల మండల కేంద్రంలోని నార్పల పంచాయతీలో బోలెడంత అవినీతి అక్రమాలు జరిగాయని, అప్పటి పంచాయతీ కార్యదర్శి ప్రస్తుతం మాజీ కార్యదర్శి అశ్వర్థ నారాయణ ప్రభుత్వ ఆదాయనికి కొట్టిన గండిపాట్లను స్పష్టంగా "నేటి దినపత్రిక సూర్య" మే 24- 2025న అవినీతి అశ్వ" స్వార్థం అంటూ ఒక కథనాన్ని స్పష్టంగా అందరికీ తెలిసేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాము. అయితే ఏ ఒక్కరు కూడా చిత్తశుద్ధితో అటువైపు దృష్టి పెట్టలేదు, మరి రాజకీయ ఒత్తిళ్ల కారణంగా అటువైపు దృష్టి పెట్టలేకపో యారా, లేక అందులో వారికి వాటాలు ఉన్నాయా అన్నది ఆ దేవుడికే ఎరుక. ఆ పంచాయతీ పరిధిలో వచ్చిన ఆదాయాన్ని వచ్చినట్లుగా ప్రభుత్వానికి జమ చేయకుండా రూ. కోట్లలోనే తన వ్యక్తిగత ఖాతాలోకి మార్చుకున్నాడు అని స్పష్టంగా కథనం రూపంలో తెలియజేశాము. ఇది గడిచిన విషయం తాజాగా... వెలుగులోకి దొంగ రసీదులు బిత్తర పోతున్న వ్యాపారస్తులు రూ.లక్ష కాదు 2రెండు లక్షల కాదు పంచాయతీ పరిధిలో ఆ పంచాయతీ కార్యదర్శి అశ్వర్థ నారాయణ దొరికినది దొరికినట్లుగా అందిన కాడికి దోచుకున్నాడని పక్కా ఆధారాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. పంచాయతీకీ ఆదాయ వనరులైన నీటి పన్ను, ఆస్తి పన్ను, భూములలోని లేఅవుట్ ల ద్వారా పంచాయతీకి లభించే మిగులు స్థలాలు, వాటి నుండి వచ్చే ఆదాయాలను సైతం పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగిన చందంగా తనను ఎవరూ చూడలేదు అని భావించాడో ఏమో తెలియదు కానీ ఆన్లైన్ కాకుండా మ్యానువల్ దొంగ బిల్లులతో రూ. కోట్లలో ప్రభుత్వ ఖజానాకీ చేరాల్సిన సొమ్మును తన ఖాతాలోకి మళ్లించుకున్నాడని తెలిసింది. వెలుగులోకి వచ్చిన ఓ దొంగ రసీదును ఈ కథనంలో జోడించి ప్రచురించడం జరుగుతుంది. ఇలాంటి దొంగ రసీదులు నార్పల పంచాయతీ వ్యాప్తంగా కుప్పలు తెప్పలుగా ఉన్నాయని తెలిసింది. అయితే మరోసారి తాజా పంచాయతీ కార్యదర్శి కొన్ని వ్యాపార సముదాయాలను పన్ను చెల్లించాలని కోరగా వ్యాపారస్తులు వారి వద్ద ఉన్న ఆ రసీదులను అధికారికి చూపడం, వాటిని చూసిన ఆ కార్యదర్శి కళ్ళు తిరిగి బైర్లు కమ్మే పరిస్థితి నెలకొందని సమాచారం. ఆయన నోటి నుండే ఇవి దొంగ రసీదులు అని చెప్పడంతో ఏమి పాలు పోనీ వ్యాపారస్తులు బిత్తరపోవడం వంతైందన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు, జిల్లా పంచాయతీ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని వారంతా సన్నద్ధమవు తున్నారని తెలిసింది. ఇప్పటికైనా ఈ అవినీతి పంచాయతీ కార్యదర్శి ఆటలు కట్టించి ప్రభుత్వానికి రావాల్సిన అ ఆదాయాన్ని మళ్లీ ఖజానాకు జమ చేయాలా చూడాలని పలువురు ఆ పంచాయతీ ప్రజలు, వ్యాపారస్తులు కోరుతున్నారు.

---

## ఆర్టీసీ బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎపిఎస్ఆర్టిసి ఎండి ద్వారక తిరుమలరావు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ను ఆర్టిసి ఎండి ద్వారక తిరుమలరావు మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్ లో తనిఖీలు చేశారు. అక్కడే ఉన్న మహిళలతో ఉచిత బస్సు సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యాలు బాగా నడుస్తున్నాయని తెలియజేశారు. ప్రస్తుతం 18 లక్షల మంది ఉచిత బస్సు లో ప్రయాణం చేస్తున్నారని మరింతగా 21 లక్షల వరకు పెరగవచ్చునని చెప్పారు. కొత్త ఆర్టిసి బస్సులను తీసుకొచ్చే విధంగా చూస్తున్నామని, ఖాళీగా ఉన్న పోస్టులను కూడా భర్తీ చేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. కడప ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా జూటూరు మహమ్మద్ రఫీ ఎన్నిక



యాడికి, మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ అనంతపురం జిల్లా సమితి సభ్యులుగా జూటూరు మహమ్మద్ రఫీ ఎన్నికయ్యారు. అనంతపురంలో జరిగిన జిల్లా మహాసభల్లో సిపిఐ పార్టీ నాయకత్వం జిల్లా సమితి సభ్యులుగా ఎంపిక చేశారు. జూటూరు మహమ్మద్ రఫీ కుటుంబం గత 35 సంవత్సరాలుగా సిపిఐ పార్టీలో కొనసాగుతూ ప్రస్తుతం సిపిఐ మండల కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ జిల్లా సమితి సభ్యులుగా నా మీద నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జాఫర్ సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణ స్వామి, జిల్లా సహాయ కార్యదర్శులు మల్లికార్జున, రాజారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలతో తాడిపత్రి నియోజకవర్గంలో సిపిఐ పార్టీ బలోపేతానికి ముందుకు కొనసాగుతామని రఫీ పేర్కొన్నారు.

## ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలలో పెన్షన్ అప్పీల్‌కు అవకాశం

**– ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం**

అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రోజుకు వందల వేల సంఖ్యలో పెన్షన్ రద్దయిన లబ్ధిదారులు హాజరవుతున్నారని వారు మండల పరిధిలో ఉంటే ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపల్ నగరపాలక సంస్థ పరిధిలో ఉంటే మున్సి పల్ కార్యాలయాలకు వెళ్లి అపీల్ చేసుకునేందుకు అవకాశం ఉందని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించి రీ వెరిఫికేషన్ ప్రక్రియను తాము నిర్వహించలేదని వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా మండల పరిషత్ అధికారి, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలో అపీల్ చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. పెన్షన్ రద్దయిన లబ్ధిదారులు ఎంపీడీవోకు అర్జీ, ఆధార్ కార్డు జిరాక్స్, రద్దయిన నోటీసు, పాత సదరం సర్టిఫికెట్, నూతనంగా జారీ చేసిన సర్టిఫికెట్ తో అపీల్ చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. సంబంధిత ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు వారి లాగిన్ ద్వారా కేటాయించిన ఆసుపత్రులకు వెళితే రీ అసెస్మెంట్లు అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు. పెన్షన్ రద్దయిన లబ్ధిదారులు వీటిని గమనించాలని సూచించారు.

## పేదల వైద్యానికి ప్రభుత్వ అండ

**– పరిటాల శ్రీరామ్ – పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ఆరోగ్యశ్రీ వర్తించని వ్యాధి చికిత్సను ప్రైవేటు ఆసుపత్రిలో పొంది ఆర్థిక భారానికి గురి అయిన నిరు పేదలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలచి ఆర్థిక భరోసా కల్పిస్తోందని ధర్మవరం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. మంగళవారం మండ ల పరిధిలోని ఆరు కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 3,38,810 రూపా యలకు సంబంధించి చెక్కులను లబ్ధిదారు లకు పార్టీ కార్యా లయంలో పరిటాల శ్రీరామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ప్రభాకర్, క్లస్టర్ ఇంచా ర్జ్ మనోహర్, కోట్ల బాబి, పల్లూరు నాయకులు పాల్గొన్నారు.

## వివాదాస్పద ఆలయ స్థలాన్ని పరిశీలించిన తహసీల్దార్



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మేజర్ పంచాయతీలో అత్యంత వివాదాస్పదమైన ముసలమ్మ ఆలయ స్థలాన్ని తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, సర్వేయర్ ప్రతాపరెడ్డి మంగళవారం పరిశీలించారు. దేవాలయానికి సంబంధించిన స్థలానికి అనంతపురానికి చెందిన ఒక వ్యక్తి 25 సెంట్లు తన పేరుతో ఆన్లైన్లో ఎక్కించుకోవడంతో వివాదం చెలరేగింది. అయితే ఆ వ్యక్తి స్థలం దగ్గరికి రాకుండా అధికారులు మాత్రమే ముందుండి పంపడం విశేషం. అయితే ఈ స్థలం ఎక్కడ ఉందనే విషయం పైన తహసిల్దార్ మంగళవారం ఆలయం వద్దకు వచ్చి పరిశీలించారు. 25 సెంట్లు విస్తీర్ణంలో సగం స్థలం అనంతపురం తాడిపత్రి 4వ వరసల రహదారి విస్తరణలో పోయిందని మిగిలిన సగం స్థలం మాత్రమే ఇక్కడ ఉన్నట్లు గుర్తించారు. ఆ స్థలం కూడా ముసలమ్మ దేవాలయ ఆలయ పరిధిలోనే ఉన్నట్లు నిర్ధారించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు సుశీలమ్మ, సూర్యనారాయణ రెడ్డి గ్రామస్తులు రవీంద్ర మల్లికార్జున, రామకృష్ణ, నారాయణస్వామి తదితరులు మాట్లాడుతూ 400 ఏళ్ల నుంచి ఈ స్థలం అమ్మవారి దేవాలయం అధీనంలోనే ఉందని ఇక్కడ అన్నదానాలు నిర్వహిస్తున్నారని, గతంలో కోనేరు కూడా ఇక్కడ ఉండేదని తాసిల్దార్ కు విన్నవించారు. ఎట్టి పరిస్థితుల్లో స్థలాన్ని అక్రమార్కులకు కట్టబెట్టవద్దని రెవెన్యూ అధికారులను కోరారు. దేవుడి స్థలాన్ని కొట్టేస్తే వారికి పుట్టగతులు ఉండవని, అమ్మవారి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని, మట్టి కొట్టుకుపోతారని తెలిపారు. శక్తి మేరకు స్థలాన్ని సంరక్షించడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. దీంతో తహసిల్దార్ శ్రీధర్ మూర్తి మాట్లాడుతూ భక్తుల మనోభావాలు తాము గౌరవిస్తామని అయితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే స్థలాన్ని పరిశీలించడానికి వచ్చామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు ముసలమ్మ తల్లి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేస్తాం : ఆర్డీవో సువర్ణ



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని అర వాండ్లపల్లి తండా, కుటాలపల్లి , పెమన కుంటపల్లి తండా, బాసంవారిపల్లి తది తర గ్రామాలలో తాత ముత్తా తల కాలం నుంచి అమ్మిన భూముల కు పట్టా దారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని ఓ గ్రామానికి చెందిన రైతు కోర్టుకు వెళ్లారు. దానిపైన మండలం లోని కొంతమంది గిరి జన సంఘం నాయకు లు ఢిల్లీలోని ఎస్టీ కమిషన్ లో ఫిర్యాదు చేశారు. రైతుల ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహిం చేందుకు ఆర్డీవో సువర్ణ పర్యటించారు. మంగళవారం పుట్టపర్తి డివిజన్ ఆర్డీవో సువర్ణ, తాహ సీల్దార్ రంగ నాయకులు, వీఆర్వో పాపారాయుడు గ్రామసభ ఏర్పాటు చేసి రైతులకు సంబం ధించిన రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగానే పలు వురు రైతులు యాభై సంవత్సరాలు క్రితం కొనుగోలు చేసిన దస్తావేజులు ఆర్డీవోకు అందజేశారు. అనంతరం పరిశీలించి పంట పొలాల సైతం పరిశీలించడం జరిగింది. విచారణలో సాగులో ఉన్న రైతు లకు న్యాయం చేస్తా మని ఇదే విషయాన్ని జిల్లా ఉన్నతాధికారు లకు నివేదికను పంప నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల రైతులు, బంజార సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రైతన్నలకు యూరియా కష్టాలు

**– డిసిఎంఎస్, ప్రైవేట్ డీలర్లు, పర్టిలైజర్స్ షాపుల్లోనూ అరకొర నిల్వలు**

**– అందుబాటులో లేని రైతుల పంటలకు సరిపడ యూరియా**

**– ముందస్తు ప్రణాళిక లేకపోవడంతోనే రైతన్నలకు యూరియా కష్టాలా?**

**– డిసింఎస్ కార్యాలయంలో యూరియా లేక నో స్టాక్ బోర్డు ఏర్పాటు.. వెనుతిరిగిన రైతులు**

**– రైతులతో కలసి డిసిఎంఎస్ కార్యాలయం వద్ద ఏపీ రైతు సంఘం జిల్లా నాయకుల ధర్నా**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఖరీఫ్ ప్రధాన పంట వేరుశెనగ సాగు చేసుదుకుందామనుకుంటే సకాలంలో వర్షాలు కురవలేదు. అదునుదాటిపోయింది. ప్రస్తుతం గత వారం రోజులుగా జిల్లాలో విస్తరంగా వర్షాలు కురుస్తున్నాయి... ఇప్పుడైనా కనీసం కంది, ఆముదం, మొక్కజొన్న, వరి సాగు చేసుకుందామనుకుంటే... యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతాన్నల కష్టాలు వర్ణతీతంగా మారాయి. జిల్లా కేంద్రం సమీపంలోని కూడేరు, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, రాప్తాడు మండలాల రైతులు ఓ వైపు డిసిఎంఎస్, మిగిలిన మండలాల్లోని రైతులు ప్రైవేట్ పర్టిలైజర్స్ షాపులు చుట్టు తిరుగుతూ అక్కడ కూడా అధికారులు, నిర్వాహకులు స్టాక్ అయిపోయిందని... యూరియా స్టాక్ లేదని బోర్డు రాసి పెట్టడంతో రైతాన్నలు ప్రభుత్వాన్ని, వ్యవసాయధికారులను విమర్శించుకుంటూ వెనుతిరిగిపోతున్నారు.అయితే దీనికి ఎవరు బాధ్యులన్న విమర్శలు రైతు సంఘం నాయకులు, రైతుల నుంచి వస్తు న్నాయి. వారం రోజులుగా డిసిఎం ఎస్ చుట్టు తిరుగుతున్నా మాకు యూరియా దొరకడం లేదని... ప్రైవేట్ పర్టిలైజర్స్ షాపుల వద్దకు వెళ్లితే అధిక ధరలతో పాటు ఇతర మందులు కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తామని నిబంధనలు విధిస్తున్నారని మంగళవారం డిసిఎం ఎస్ కార్యాలయానికి యూరియా కో సం వచ్చిన వివిధ మండలాల రైతా న్నలు ఆందోళన వ్యక్తం చేశారు. మరో విశేషం ఏమింటే రాజకీయ పలుకబడి, ఎక్కువ ఎకరాలు, పం టలు సాగు చేసే బడా రైతులకు మాత్రం యూరియా దొరుకుతోందని,,, పేద ఎకరా, రెండు ఎకరాలు భూము లున్న రైతులకు మాత్రమే యూరియా కొరత ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే జిల్లాలో వ్యవసాయాధికారులు రైతుల పంటలకు సాగుకు అవసరమైన యూరియాకు ప్రతిపాదనలు పంపించి తెప్పించడంలో ముందస్తు ప్రణాళికలు లేకపోవడమే ఒక కారణమని రైతుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి, అయితే ఖరీఫ్ ప్రారంభమైనప్పటి జిల్లాలో ఎంత యూరియా వచ్చింది, ఎన్ని టన్నులు డిసిఎంఎస్‌కు, ఎన్ని టన్నులు ప్రైవేట్ డీలర్లకు కేటాయించారు. సరాఫరా చేశారనే సరైన లెక్కలు, ప్రణాళికబద్దకంగా చేపట్టకపోవడంతో ఈ సమస్య తలెత్తి నట్లు స్పష్టంగా తెలుస్తోంది. అయితే జిల్లాలో యూరియా కృత్రిమ కొరత సృష్టించి... ప్రైవేట్ డీలర్లు కు అధికంగా కేటాయించి... యూరియా పక్కదారి పట్టించి పేద, సామాన్య రైతులకు యూరియా అందుకుండా చేశారనే బలమైన విమర్శలు ఉన్నాయి.



### డీసీఎంఎస్ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల ధర్నా

డిసిఎంఎ కార్యాలయంలో యూరియా స్టాక్ లేదని అధికారులు మంగళవారం నో స్టాక్ బోర్డు ఏర్పాటు చేయడంతో ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి ,పండ్లతోటలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి శివారెడ్డి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బిహెచ్ రాయుడు మాట్లాడుతూ జిల్లాలో రైతులకు అవసరమైన దానికంటే తక్కువ యూరియా బస్తాలు రావడంతో.. తమకు యూరియా బస్తాలు వస్తాయో.. రావో.. పంటలు సాగుచేమ లేమో ఆందోళనలో రైతాన్నలు ఉన్నారన్నారు. జిల్లా కేంద్రంలో డిసిఎంఎస్ వద్ద గత రెండు రోజులుగా రైతులు యూరియా అందుతుందో లేదని ప్రభుత్వం రేషన్ విధానం ద్వారా ఆధార్ కార్డు కు రెండు బస్తాలే ఇవ్వడం తో రైతులు దిక్కుతోచని పరిస్థితిల్లో ఉన్నారన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో 3వేల 519 టన్నులు యూరియా అందుబాటులో ఉందని రైతులు ఇబ్బందులు కు గురి కావద్దని చెబుతు న్నారని, కానీ డిసిఎంఎస్ అధికారులుస్టాక్ లేదని చెప్పడం రైతులను ఆందోళన గురి చేస్తుందన్నారు. ఫర్టిలైజర్ షాపుల్లో నిలువ ఉన్న యూరియా ఉన్న అవసరం లేకున్నా పురుగు మందులు కొనాలని షరతులు పెట్టడంతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఏవో వెంకటకుమార్ దృష్టికి రైతులు తీసుకెళ్లారు. అనంతరం పలువురి రైతులకు ప్రైవేట్ పర్టిలైజర్స్ దగ్గరికి వెళ్లి యూరియాను ఇప్పించారు. రైతులు భాగ్యలక్ష్మి ,బయన్న, నాగేశ్వర్ రెడ్డి లక్ష్మిరెడ్డి నారాయణస్వామి ఆదినారాయణ జితేందర్ రెడ్డి కాజా ఖాదర్ బాషా వెంకట్ రెడ్డి వివిధ మండలాలు రైతులు పాల్గొన్నారు.

**ఇతర మందులు కొంటేనే యూరియా ఇస్తామనే**

### ఫర్టిలైజర్స్ షాపులపై చర్యలు

**– వెంకటకుమార్, ఏవో, అనంతపురము రూరల్**



జిల్లా కేంద్రంలోని డిసిఎంఎస్ కార్యాలయంకు అనంతపురము రూరల్ మండలంతో పాటు సమీప మండలాల రైతులు పెద్ద ఎత్తున తరలిరావడంతో యూరియా స్టాక్ అయిపోయింది. అయితే కొన్ని పర్టిలైజర్స్ షాపులలో యూరియా అందుబాటులో ఉంది. ఆధార్‌కార్డు తీసుకెళ్లితే ఒక్కో రైతుకు రెండు బస్తాలు యూరియా ఇస్తారు. ఎవరైనా ప్రైవేట్ పర్టిలైజర్స్ నిర్వాహకులు ఇతర మందులను కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తామనే నిబంధనలు పెడుతున్నారని, అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్నారని రైతులు తమ దృష్టి తీసుకువస్తే... ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆలాంటి పర్టిలైజర్స్ లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. డిసిఎంఎస్ గోడౌన్‌లో యూరియా స్టాక్ అయిపోవడంతో మంగళవారం పంపిణీ చేయలేదని, అయితే వచ్చిన రైతులకు టోకెన్లను పంపిణీ చేశారని, స్టాక్ వచ్చిన తరువాత రైతులకు యూరియా పంపిణీ చేస్తాం.

## జిల్లాకు చేరుకున్న 1016 మెట్రిక్ టన్నుల ఎరువు

**– పరిశీలించిన ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఫ్యాక్ట్ కంపెనికి చెందిన 20: 20: 0:13 ఎరువు మంగళవారం నగర శివారులో రైల్వే వేగాన్లకు 1016 మెట్రిక్ టన్నులు వచ్చినట్లు అనంతపురం ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ తెలిపారు. ఇందులో 826 మెట్రిక్ టన్నులు ప్రైవేట్ డీలర్లకు, కంపెనీ గోదాంకు 190 మెట్రిక్ టన్నులు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. మార్క్ ఫెడ్ కు ఎరువు కేటాయింపు లేదని ఎడిఏ తెలిపారు. ఎరువులు, యూరియా జిల్లాకు వచ్చిన మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో కేటాయింపుల ఆధారంగా ప్రైవేట్ డీలర్లు, ప్రభుత్వ సంస్థలకు సరఫరా చేస్తున్నట్లు ఏ డి ఏ తెలిపారు.

## నీట్ పీజీ ఫలితాల్లో సత్తా

**– ఆలిండియాలో ర్యాంక్ సాధించిన అనంత వైద్యుడు సయ్యద్ షాహుర్ రఫాత్**



అనంతపురం, మేజర్ న్యూస్ : ఇటీవల విడుదలైన నీట్ పీజీ పరీక్షలలో అనంతపురం కు చెందిన యువ వైద్యుడు అత్యంత ప్రతిభను కనబరిచాడు. ఆల్ ఇండియా స్థాయిలో 10717 ర్యాంకును సయ్యద్ షాహుర్ రఫాత్ సాధించి సత్తా చాటాడు. నగరంలోని అర్బన్ ఫీల్డ్ మెడికల్ ఆఫీసర్ గా పని చేస్తున్న సయ్యద్ హుస్సేన్, ఆర్ డి టి లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న రిజ్వానా పర్వీన్ ల తనయుడు. ఎంబిబిఎస్ కోర్సును కడపలోని రిమ్స్ లో పూర్తి చేశాడు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి 800 మార్కులకు గాను 551 మార్కులను సాధించి ఆలిండియా స్థాయిలో ర్యాంకును సాధించుకున్నాడు. అతనిని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.

# ప్రజా ఆరోగ్యానికి సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం

బత్తలపల్లి మేజర్ న్యూస్ : ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ఎంతో శ్రద్ధగా అందజేస్తున్న మందులను బత్తల పల్లి మండలం, పోట్లమర్రి పంచాయతీ సచివాలయ సిబ్బంది చెత్తబుట్టల పక్కన పారేశారు. దీనిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మందులు, ఆరోగ్య కిట్లను సచివాలయాల ద్వారా పంపిణీ చేస్తుంది. కానీ, ఇక్కడ అందుకు భిన్నంగా, మందుల పెట్టెలను నిర్లక్ష్యంగా చెత్తాచెదారం పక్కన ఉంచి, ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.




**నిర్లక్ష్యంగా ఉంచిన మందులు**

ప్రజలు ఆరోగ్యానికి ఉపయోగించే మందులు ఉన్న ఒక పెట్టెను చెత్త, పాత వస్తువులు, చిందరవందరగా పడి ఉన్న గదిలో మూలకు పెట్టారు. ఈ పెట్టెలో ఉన్న సీసాలు, మందుల బాటిళ్లు బహిరంగంగా ఉన్నాయి. ఇవి ప్రజలకు పంపిణీ చేయాల్సిన మందులు కావడం గమనార్హం. దుమ్ము, చెత్త మధ్య ఇలా మందులను ఉంచడం వల్ల వాటి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. అంతేకాక, ఈ మందులు వినియోగదారులకు చేరే లోపల వాటి కాలపరిమితి ముగిసిపోయే అవకాశం ఉంది.

**పలువురు ప్రజలు ఆగ్రహం:**

ఇలా నిర్లక్ష్యంగా మందులను ఉంచడం పట్ల స్థానిక ప్రజలు,



ప్రజారోగ్య కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కోసం ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు మరియు మందులను సద్వినియోగం చేయకుండా, ఈ విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజల పట్ల సచివాలయ సిబ్బందికి ఉన్న బాధ్య తారాహిత్యాన్ని సూచిస్తోందని వారు విమర్శించారు. "ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు పెట్టి ప్రజలకు మంచి చేయా లనుకుంటుంటే, కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యంతో ఆ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారు," అని ఒక స్థానిక నాయకుడు అన్నారు. "వెంటనే దీనిపై విచారణ జరిపి, బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని" వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి, మందులను వెంటనే పరిశుభ్రమైన ప్రదేశంలో ఉంచేలా చర్యలు తీసుకుంటారని ప్రజలు ఆశిస్తున్నారు. లేదంటే, ఈ నిర్లక్ష్యం మరిన్ని ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జ్ఞాన అభివృద్ధికి గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయి..

**ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**

రామగిరి మేజర్ న్యూస్: జ్ఞానాభివృద్ధికి గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. మంగళవారం రామగిరి మండల కేంద్రంలో ఉన్న పరిటాల హరి మెమోరియల్ అనంత అక్షరం ఇది ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శాఖ గ్రంథాలయాన్ని స్థానిక టిడిపి నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని వసతులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రంథాలయంలో కొద్దిసేపు పుస్తకాలను చదివారు. అనంతరం మాట్లాడుతూ పరిటాల రవీంద్రకు చదువు అంటే చాలా ఇష్టం అని ఆ కాలంలో అందరికీ జ్ఞానాన్ని అందించాలని లక్ష్యంతోనే ఈ పరిటాల హరి మెమోరియల్ అనంత అక్షరం ఇది గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ



కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పరంధామ యాదవ్, మారుతి ప్రసాద్, శ్రీధర్ నాయుడు, విశ్వనాథ్, గుర్రం శ్రీనివాసులు, పూజారి అక్కులప్ప, గోరంట్ల రామంజి, గ్రంథాలయ అధికారి తదితరులు పాల్గొన్నారు.



## భవిష్యత్తు ఆలోచనలకు..

# వెల్లువెత్తిన ప్రశంసలు

**జాతీయ స్థాయి పురస్కార గ్రహీత వజ్రకరూరు సర్పంచ్ మండ్ల మోనాలిసాకు రాష్ట్రస్థాయి ప్రశంసలు**

వజ్రకరూర్, మేజర్ న్యూస్ : భారత నాణ్యత మండలి దేశవ్యాప్త సర్పంచులకు ఆన్లైన్లో నిర్వహించే సర్పంచ్ సంవాద్ పోటీల్లో వజ్రకరూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మండ్ల మోనాలిసా జాతీయస్థాయిలో గత జూలై మాసానికి ప్రథమ స్థానంలో నిలిచి



జాతీయ పురస్కారం అందుకున్నందుకు రాష్ట్రస్థాయి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయని, ఇందులో భాగంగా సర్పంచ్ భవిష్యత్తు ఆలోచనలు ప్రతి చోట అమలు చేయాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ సూర్యకుమారి ఐఏఎస్ అభినందనలు తెలియజేయడం గర్వనీయమని ఇన్చార్జ్ ఎంపిడిఓ దామోదర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మల్లయ్య అన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ నుంచి ప్రశంసలు అందుకున్న సర్పంచ్ మోనాలిసాను మంగళవారం స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపి డిఓ దామోదర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మల్ల య్య ఘనంగా సత్కరించారు. చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీ అనే అంశం మీద తన ఆలోచనలను పంచుకొని రూ.35వేల నగదు బహుమతి సర్పంచ్ అందుకోవడం గొప్ప విషయం అని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ సిబ్బంది శంకర్, మనీ, సచివాలయ సిబ్బంది నారాయణ స్వామి, తిమ్మప్ప, ప్రీతి, అబ్రహం, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# వీర జవాన్ మురళి నాయక్ జీవిత కథపై సినిమా

కదిరి, మేజర్ న్యూస్:భారత్ - పాకిస్తాన్ మధ్య జరిగిన ఆపరేషన్ సింధూర్ లో తెలుగు జవాన్ మురళీ నాయక్ (22) వీర మరణం పొందిన జీవిత కథ విషయం తెలిసిందే. అయితే, వీర జవాన్ ఇప్పుడు సినిమాగా రానుంది. ఈమేరకు అధికా రికంగా ప్రకటించారు. బిగ్ బాస్ ఫేమ్ గౌతమ్ కృష్ణ ఈ చిత్రంలో టైటిల్ పాత్ర పోషిస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్ లో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తు న్నట్లు నిర్మాత కె.సురేశ్ బాబు తెలి పారు. ఈ సినిమా ప్రకటన సందర్భంగా గౌతమ్ కృష్ణ పలు వ్యాఖ్యలు చేశారు.



ఆపరేషన్ సిందూర్ మన దేశ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే ఒక ముఖ్య అధ్యాయమని అన్నారు. ఈ సినిమా నిర్మించేం దుకు మురళీ నాయక్ తల్లిదండ్రుల అను మతి తీసుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా జరిగిన ఈ కార్యక్రమం లో మురళీ నాయక్ తల్లిదండ్రులు ముదా వత్ శ్రీరామ్ నాయక్, జ్యోతిబాయి పాల్గొ న్నారు. గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన మురళీ 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా నియంత్రణ రేఖ వద్ద పని చేస్తూ మరణించారు.

# ట్విట్టర్ పోస్ట్‌పై స్పందించిన మంత్రి సత్యకుమార్

**- చంద్రబాబు నగర్‌లో రోడ్ల సమస్యకు పరిష్కారం**

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని చంద్రబాబు నగర్ ప్రాంతంలో వర్షం కారణంగా రోడ్ల దుస్థితి వెలుగులోకి వచ్చింది. వర్షపు నీరు నిల్వ ఉండటంతో రహదారులు మురికిగా, జారి పడేలా మారడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను స్థానికులు ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేస్తూ ప్రస్తావించారు. ఆ విషయం తెలుసుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ వెంటనే స్పందించారు. ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబును మరియు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ ని అప్రమత్తం చేస్తూ, సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు హరీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్‌తో కలిసి చంద్రబాబు నగర్‌లో రోడ్ల పరిస్థితిని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమగ్రంగా గమనించి, తక్షణమే పరిష్కార పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.



# ప్రజల సమస్యలే మా ప్రాధాన్యం

**-35 వార్డులో బండ గుంతపై సత్వరమే చర్యలు**

**- హరీష్ బాబు**

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని 35వ వార్డులో ఉన్న బండ గుంత కారణంగా స్థానిక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో గుంతలో నీరు నిల్వ ఉండటం వల్ల పరిశుభ్రత సమస్యలు పెరుగుతున్నాయి. స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను ధర్మవరం 35వ వార్డు ప్రజలు మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు కు తెలియజేశారు. దీనిపై ఆయన వెంటనే స్పందించి స్వయంగా అక్కడికి వెళ్లి పరిస్థితిని పర్యవేక్షించారు. శాశ్వత పరిష్కారం చూపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ను విజ్ఞప్తి చేశారు. హరీష్ బాబు మాట్లాడుతూ %-% ప్రజల సమస్యలే మాకు ప్రాధాన్యం. ప్రజలు సురక్షితమైన వాతావరణంలో జీవించేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కట్టుబడి ఉన్నారు, అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్ డి.ఈ. వీరేష్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శాంసన్, టిడిపి నారాయణస్వామి, చింతా లక్ష్మీనారాయణ, రాయపాటి శివానంద, రాజు, తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే ని కలిసిన ఎమ్ ఎస్ రామయ్య హాస్పిటల్స్ సిబ్బంది

రామగిరి మేజర్ న్యూస్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మంగళవారం స్వగ్రామంలో కార్యకర్తలతో బిజీ బిజీగా గడిపారు. మంగళవారం బెంగళూరుకు చెందిన ఎమ్ ఎస్ రామయ్య హాస్పిటల్స్ సిబ్బంది ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాప్తాడు నియోజకవర్గం లో హెల్త్ క్యాంపు నిర్వహించడానికి విధివిధానాలపై చర్చించడానికి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా త్వరలోనే నియోజకవర్గంలో ఉచిత మెగా శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు, శ్రీధర్ నాయుడు పాల్గొన్నారు.



# తుమ్మల మారమ్మ విగ్రహ ప్రతిష్ట

**-పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు...**

రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలంలోని ఏడుగుర్రాళ్లపల్లి గ్రామంలో మంగళవారం తుమ్మల మారెమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని సందర్శించుకున్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, మాజీ ఎంపీపీ పరంధామ యాదవ్, తెలుగు యువ నాయకుడు శ్రీధర్ నాయుడు, మాదాపురం శంకర్ ,బూత్ కన్వీనర్ మానేరు ఓబుళపతి, అంగడి పవన్ రాజ్, పేరూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డీ సుబ్బు, యూనిట్ ఇంచార్జ్ కుక్కప్ప గారి శ్రీనివాసులు, మైనారిటీ సెల్ దాదా పీరా నాగభూషణ వరద ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# మైదుగోళంలో గ్రామసభ



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండల పరిధిలోని మైదుగోళం పంచాయతీలో మంగ ళవారం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు గ్రామసభ నిర్వ హించారు. ఈ సందర్భంగా అధి కారులు, నాయకులు మైదుగోళం గ్రామాన్ని సందర్శించి, గ్రామంలో ఉన్న సమస్యల ను తెలుసుకొని, అనం తరం జిల్లా పరిషత్ పాఠశాలను సంద ర్శించి అక్కడ ఉన్న టువంటి విద్యార్థులను, ఉపాధ్యాయులను నుండి సమస్యలను తెలుసుకొని మండలంలో ఉన్న సంబంధిత అధికారులు సమస్యలను వివరించి త్వరితగతి న సమస్యలు పరిష్క రిస్థామని, గ్రామంలో అభివృద్ధి, సంక్షేమం, ప్రజలు ఎదురుకొం టున్న భూ సమస్యలు ఉన్న అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మైదుగోళం సర్పంచ్ రామచంద్ర రెడ్డి, తెలు గుదేశం పార్టీ మండల అధ్యక్షులు అభిలాష్, తహసీల్దార్ సౌజన్య లక్ష్మి , లేపాక్షి ఎస్ఐ నరేంద్ర, ఎంపీడీవో నరసింహ మూర్తి, లేపాక్షి మండల సమ న్వయకర్త జయప్ప, మండల విద్యాధికారి నాగరాజు,ఏ ఈ వెంక టేశ్వరులు, పశు సంవర్తక శాఖ అధికారి కిషోర్, ఆర్ అర్డబ్ల్యూ అధికారి దివ్య , పి ఆర్ ఏ ఈ వరప్రసాద్ , మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, మారుతి ప్రసాద్, మైదుగోళం సర్పంచ్ రామచంద్ర రెడ్డి, ప్రకాష్, మూర్తి, కహాలీల్, ముబారక్, షాజు, శ్రీనా, మంజు, సిగబాత్, గ్రామస్థులు ఇతరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అనర్థదాయకం..

## - విద్యార్థినులకు అవగాహన



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రెడ్డిపల్లి రామాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆవరణంలో మంగళవారం డిసిపిఓ మేఘన అంగన్వాడి కార్యకర్తలు సిబ్బంది ఆధ్వర్యంలో అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు అనేక అనర్థదాయకాలకు దారితీస్తాయని వివరించారు. బాల్య వివాహాల వలన భవిష్యత్తులో జరిగే అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుం దని, అందువలన ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గుర్తించి తల్లిదండ్రు లకు, సమీప పరిస రాల వాసులకు, విద్యార్థులు వివరించి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో జి ఎం ఎస్ కె భారతి, అంగన్వాడీ కార్యకర్త మేరీ, సుజాత ,అనిత, లక్ష్మీ లు ఉన్నారు.

# గొర్రెలు వాహనం బోల్తా..



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని 42వ జాతీయ రహ దారి పై మంగళవారం సంతతోపు సమీపం లో మదనపల్లి వైపు వెళు తున్న గొర్రెల వ్యానుకు అదే వైపుగా వెళుతున్న లారీ వెనుక భాగం తాకడంతో గొర్రెలు తరలించే వాహనం బోల్తా పడింది. అందు లోని గొర్రెల యజమా ని నజీర్ కు తీవ్ర గాయలయ్యాయి. క్షత్ర గాత్రుని108 వాహనం లో తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. మెరుగైన వైద్యం కోసం మదన పల్లికి తరలించినట్లు సమాచారం. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

# ప్రకృతి వ్యవసాయ విభాగ స్టాళ్ల పరిశీలన

గుడిబండ,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రకృతి వ్యవసాయ భాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను మంగళవారం కేంద్ర అడిషనల్ రూరల్ సెక్రెటరీ అనిల్ కుమార్, సెర్ప్ సీఈఓ కరుణ సుదర్శన్ అదేవిధంగా డిపిఎం లక్ష్మ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ రైతులతో అధికారులు మాట్లాడి మార్కెటింగ్ చేసే విధానంపై వారు రైతులతో కలిసి చర్చించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యత లాభాలు అదేవిధంగా రైతులకు కలిగే లాభాల గురించి వారు రైతులకు వివరించారు. అనంతరం బూదిపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతు కిష్టప్ప సాగు చేస్తున్న హాఫ్ మూన్ మోడల్ ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఎం లక్ష్మానాయక్ ఆఫ్ మూన్ మోడల్ లో వేసే పంటల గురించి, విత్తనాల ఎంపిక అదేవిధంగా పద్ధతులపై అధికారులకు ఆయన క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎం టి ఎల్ రమేష్, ఏపీ సీఎం ఎఫ్ సిబ్బంది, కమ్యూనికేషన్ సిబ్బంది, ఎన్ఎఫ్ఐలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మడకశిరకు ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ రావడంపై

# ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీకు ఘన సన్మానం

**అమరాపురం మేజర్ న్యూస్:** మడకశిర నియోజకవర్గానికి ఒక్కలిగ ల అభివృద్ధి కొరకు నియోజకవర్గం రథసారతులు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు అమరాపురం మండలం ఒక్కలిగా సేవా సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అలానే నూతన వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ దినదినాభివృద్ధి చెందడంలో బలమైన కమ్యూనిటీ ఒక్కలిగల సేవలు గుర్తించి అధిష్టానం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మడకశిర నియోజకవర్గం ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ పదవి అందించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, మారుతి ప్రసాద్, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు



స్టూడియో హనుమంతరాయ, శ్రీ సాయి విద్యానికేతన్ కరస్పాండెంట్ నాగవనపల్లి మంజునాథ్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, నవీన్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, బిఎస్ నాగరాజు, సింగల్ విండో డైరెక్టర్ దాదా పీర్, ఒక్కలిగా సేవా సమితి నాయకులు రాఘవేంద్ర, చెన్నప్ప, గునేపల్లి దయానంద, ఎంపీటీసీ ఓంకార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**-రోగికి మందులు, ఇంజక్షన్ కంటే ఆప్యాయ పలకరింపే ఉపశమనం**

**- ఆసుపత్రికి వచ్చిన వారితో వైద్యసిబ్బంది తీరు మర్యాదపూర్వకంగా ఉండాలి**

**- వైద్య సిబ్బందితీరుపై ఫిర్యాదులు వస్తే సహించేది లేదు**

**- రొళ్ల సీ.హెచ్.సి సిబ్బందికి ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల ఆదేశం**

రొళ్ల, మేజర్ న్యూస్ : ఆరోగ్యం బాగాలేక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించి వారితో మర్యాదపూర్వకంగా మెలగాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని సీ.హెచ్.సీలో హెచ్.డీ.ఎస్(ఆసుపత్రి అభివృద్ధి సంస్థ) మీటింగును మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న రోగులను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సదుపాయాలు, వైద్యుల ప్రవర్తన తీరు, స్పందించే తీరుపై వారు ఆరాతీశారు. రోగులను పరామర్శించిన అనంతరం ఆసుపత్రి రికార్డులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్సీని వైద్య సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యం,మౌలిక సదుపాయాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ఈ సందర్భంగా వైద్యులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ..

రోగులు వైద్యుల నుండి చికిత్స కంటే ఆప్యాయ పలకరింపును కోరుకుంటారన్నారు. వైద్యులు రోగులతో మర్యాదగా, సరదాగా, అప్యాయపూర్వకంగా నడుచుకుంటే మొదటగా రోగుల్లో తమకు ఏమీ కాదు, డాక్టర్లు ఉన్నారనే నమ్మకం, ధైర్యం కలుగుతుందని ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది అమర్యాదగా, చిరాకుగా ప్రవర్తిస్తే...ఇక్కడికి ఎందుకొచ్చాం అనే



ఉద్దేశం కలగడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతుందన్నారు. నియోజకవర్గంలో ఏ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినా రోగాలు తగ్గిపోతాయి. మరెక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదనే ఉద్దేశం ప్రజల్లో కలిగేలా వైద్యుల పనితీరు ఉండాలన్నారు.. వైద్య సిబ్బంది తీరుపై నియోజకవర్గ ప్రజలు ఫిర్యాదులు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజాసంక్షేమం, ప్రజల ఆరోగ్యం, ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలలపై నమ్మకాన్ని పెంచడమే లక్ష్యంగా వైద్య సిబ్బంది పనితీరు ఉండాలని. ఈ విషయంలో ఎలాంటా రాజీ లేదు అని వైద్యసిబ్బందికి ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, పార్టీ నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి

## - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నా రు. మంగళ వారం పాలసముద్రం సమీపంలో గల మాదక ద్రవ్యాలు, కస్టమ్స్, పరోక్ష పన్నుల జాతీయ అకాడమీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయం నందు విద్యా లయ మేనేజ్మెంట్ కమి టీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహిం చారు.ఈ సమావేశంలో 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించి బడ్జెట్, అడ్మిషన్లు, సిబ్బందికి జీతాలు, స్కూల్ ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి.. తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రతి ఉపాధ్యాయుని ప్రధాన బాధ్యత న్నారు. సెప్టెంబర్ 2న జరగబోయే పరీక్షలకు ముందు అంటే నేటి నుంచి నుండి పేరెంట్ టీచర్స్ మీట్ ను సమ ర్థవంతంగా నిర్వహిం చాలని పిటిఎం ద్వారా విద్యార్థుల చదువు స్థితిగతులు, విద్యార్థుల సిలబస్, పరీక్షల టైం టేబుల్, తల్లిదండ్రులకు అర్థమయ్యేలా తెలియచేయాల న్నారు. ం.విద్యాలయ శాశ్వత భవన నిర్మాణానికి, సిబ్బంది నియామకానికి తన ద్వారా కేంద్రీయ విద్యా లయ సంఘటన కమీషనర్ కు ఉత్తరం పంపించాలన్నారు. ప్రార్థనా మైదానాన్ని కాంక్రీట్ సిమెంట్ తో ఏర్పాటు చేయాలని, విద్యార్థుల వేచి ఉండడానికి బస్ షెల్టర్, స్పీడ్ బ్రేకర్స్, క్రీడా మైదానం ఏర్పా టుకు చర్యలు తీసు కోవాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్య క్రమంలో కమిటీ సభ్యు లు నాసిన్ డిప్యూటీ డైరెక్టర్ ఈ.శేషు, కేంద్రీ య విద్యాలయ ప్రిన్సి పాల్ బి.కృష్ణా రావు, ఆర్ అండ్ బి ఎస్.ఈ సంజీ వయ్య, కృష్ణప్ప, నాగరాజు, శశికళ, నరసింహులు పాల్గొన్నారు.



# మీ ఆలోచన సూపర్..

## – చీర సంచులు, కుక్కలకు క్యూఆర్ కోడ్ బహుబాగు – డిస్కవర్ అనంతపురం అనిల్‌కు సిడిఎంఏ కితాబు




**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరాలను బాగు పరచాలనే సదుద్దేశంతో స్వచ్ఛందంగా అందరినీ ఆలోచింపజేస్తున్న మీ ఆలోచనలు సూపర్ బహు బాగుగా ఉన్నాయని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి సంపత్ కుమార్, డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్ ను పొగడ్తలతో ముంచెత్తారు. మంగళవారం జిల్లా పర్యటనలో భాగంగా అనంతపురం నగరపాలక సంస్థలో ఏర్పాటుచేసిన కమిషనర్ల సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చిన సిడిఎంఏ తొలిత డిస్కవర్



అనంతపురం ఏఎంసీ సంయుక్తంగా ప్లాస్టిక్ ని యంత్రణే లక్ష్యంగా చేస్తున్న బట్ట సంచుల ఉద్యమం గురించి తెలుసుకొని వారు చీరలతో తయారుచేసిన సంచులను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా కుక్కలకు ఆపరేషన్ల తర్వాత క్యూఆర్ కోడ్ స్కానింగ్ బెల్ట్ ను అమర్చడం వల్ల కలిగే ప్రయోజనాలను అనిల్ వివరించగా సిడిఎంఏ అందుకు సైతం ఫిదా అయ్యారు. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయం ఇలా ఉండాలని మెప్మా విభాగానికి సూచన... కాయగూరలు, చిన్నపాటి సరుకులు అనుకూలంగా తీసుకెళ్లేందుకు ప్లాస్టిక్ కవర్ కు పెట్టే విలువ కన్నా కొద్దిపాటి ఖర్చుతో నెలల తరబడి ఉపయోగపడే పాత చీరల సంచుల ఆలోచన మంచిదని ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా చీర సంచులు బాగుంటాయని తెలియజేశారు. అనంతరం అక్కడి నుండి పలువురితో సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరిస్తూనే సమావేశానికి హాజరై తన అద్భుత ప్రసంగంతో అందరినీ ఆకట్టుకున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# పోలీసుల గురించి మాట్లాడే అర్హత పెద్దారెడ్డికి లేదు..

## – నీకు మాట వినకుంటే అవినీతిపరులా.??

## – గత ఐదేళ్ల కాలంలో నువ్వు చెప్పినట్లు విని ప్రస్తుతం పోస్టింగ్ లేక ఇబ్బందులు పడుతున్నారు – భగత్ సింగ్ నగర్ కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున

**.తాడిపత్రి, మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి పోలీసుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని తాడిపత్రి భగత్ సింగ్ నగర్ కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి పెద్దారెడ్డి పై తీవ్ర స్థాయిలో ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు తాను తాడిపత్రికి వస్తే ఫ్యాక్షన్ తిరిగితేస్తానని చెప్పిన ఆయన మళ్లీ ఏ ముఖంతో తాడిపత్రిలోకి అడుగు పెట్టాలని చూస్తున్నాడని మండిపడ్డారు. నిన్న పెద్దారెడ్డి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ఎస్ ఐ ధరణీ బాబు గురించి మాట్లాడారు , గత ప్రభుత్వంలో ఎస్ ఐ గా పనిచేసిన ధరణీ మళ్ళీ ఈ ప్రభుత్వం లో పనిచేస్తున్నాడు అని అన్నాడు , రవీంద్రా రెడ్డి తో కొల్యూడ్ అయ్యాడు అని వ్యాఖ్యానించడం జరిగింది. పెద్దారెడ్డి నువ్వు నీతి వాఖ్యాలు మాట్లాడే ముందు తెలుసుకోవలసింది ఒకటి, అప్పుడు నీ ప్రభుత్వం లో నువ్వు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఇదే ధరణీ బాబు ఎస్ ఐ గా ఉన్నప్పుడు నువ్వు ఎన్నిసార్లు పొట్టి రవీ ని ఊరిలోకి రానివ్వద్దని జిల్లా నుంచి బయటకు పంపండి అని ఫోన్ చేయలేదా , అప్పటి డి.ఎస్.పి చైతన్యకి చేయలేదా?? దేవుడి మీద ప్రమాణం చేస్తావా?? అంటూ ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం లో జెసి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు తాడిపత్రి రూరల్ ఎస్ ఐ గా రాజశేఖర్ రెడ్డి తాడిపత్రి రూరల్ కి ప్రభాకర్ రెడ్డి రేకమెండేషన్ తో రావడం జరిగింది. ఇదే రాజశేఖర్ రెడ్డి వైయస్సార్సీపి ప్రభుత్వం రాగానే నీ ప్రోద్భలం తో పొట్టి రవీ ని 307 అక్రమ కేసు పెట్టి వెంటనే పిడి యాక్ట్ కి పంపలేదా?? ఇదే రాజశేఖర్ రెడ్డి పెద్దవడుగూరు ఎస్ ఐ మీ ప్రభుత్వం ఉన్నంత కాలం పనిచేయలేదా ? అంటే రాజశేఖర్ రెడ్డి నీతో కొల్యూడ్ అయినాడా. అదే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం లో డి.ఎస్.పి గా వచ్చిన జయరాం సుబ్బారెడ్డి నీ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చాక కూడా కొనసాగలేదా?? అంటే దీని ప్రకారం ఎస్ ఐ రాజశేఖర్ రెడ్డి , జయరాం సుబ్బారెడ్డి నీతో కొలైడ్ అయ్యారా?? నీ ప్రభుత్వం లో నీ కూతలు విని రవీంద్ర రెడ్డి ఏపొట్టి రవి ని 5సంవత్సరాలు తాడిపత్రి లోకి రానివ్వకుండా ఇబ్బందిపెట్టినందుకు ఇప్పుడు వాళ్ళు పోస్టింగులు లేక నిన్ను అమ్మనా బూతులు తిట్టుకుంటున్నారు , ముందు అది తెలుసుకో. గతంలో ఎస్ ఐ ధరణీ బాబు నీ ప్రభుత్వం లో కూడా నిష్పక్షపాతముగా వ్యవహరించాడు కాబట్టే ఇప్పుడు కూడా కొనసాగుతున్నాడు.

పెద్దారెడ్డి నువ్వు పోలీసుల గురించి మాట్లాడే అర్హతే లేదు , నీలాగా జెసి ప్రభాకర్ రెడ్డి పోలీసులను వాడుకొని రాజకీయం చేసి ఉంటే నువ్వు తిమ్మంపల్లి లో కూడా అడుగుపెట్టేవాడివి కాదు , ఈపాటికి రెడ్డిపల్లి లేదా కడప జైల్లో చిప్పకూడు తినేవాడివి. నీకు చింత చచ్చినా పులుపు చావలేదు నీ అహంకారం నీ కారుకూతలతోనే నువ్వు పతనం అయినావు. ఇకనైనా నీ కారుకూతలు తగ్గించుకుంటే మంచిది. ప్రెస్ మీట్ లో అభివృద్ధి గురించి మాట్లాడుతున్నావ్ , అభివృద్ధి అంటే నువ్వు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు బెంజ్ , ఆడి , డిస్కవరీ మరియు కోమటికుంట్ల లో 60 ఎకరాల భూమి కొనడం , తాడిపత్రి లో మునిసిపల్ స్థలం ఆక్రమించి విలాసవంతమైన భవనం కట్టడం , తాడిపత్రి చుట్టుపక్కల బినామీ పేర్లతో స్థలాలు కొనడం , జక్కల చెరువు దగ్గర క్రషర్ మిషన్ వేయడం , హైదరాబాద్ లో నీ కొడుకుల కోసం లగ్జరీ అపార్ట్మెంట్ లు కొనడం వీటికి పోటీ పడాలన జెసి ప్రభాకర్ రెడ్డి గారు . నువ్వు అంటే కొత్త బిచ్చగాడివి 1 టైం ఎమ్మెల్యే వి మా జెసి ఫ్యామిలీకి 40 ఏండ్ల రాజకీయ చరిత్ర ఉంది అన్నది మరచిపోకు. నీ గురించి ప్రెస్ మీట్లు పెట్టడం సిగ్గుచేటుగా ఉంది. రోజు ఏంది రా తాడిపత్రి కి వస్తా అంటున్నావు నీ కొడుకులు ఏమైనారు రా ?? రేయ్ పెద్దారెడ్డి గతంలో కూడా మేము చెప్పినాం నీ కొడుకులను రమ్మని కానీ ఎప్పుడూ కూడా నువ్వు నీ కొడుకులు వస్తారు అని మాత్రం అనవు ఎందుకు?? నీ కొడుకులు వస్తే కేసుల్లో ఇరుక్కుంటారు అని నీ భయం కానీ అమాయకులైన వైసిపి కార్యకర్తలు మాత్రం కేసుల్లో ఇరుక్కోవాలి. ఇన్ని సార్లు మా వాళ్ళు ప్రెస్ మీట్లు పెట్టి నీ కొడుకులు తాడిపత్రి కి రావచ్చు కదా అని అడిగినా ఇప్పటి వరకు దాని గురించి మాట్లాడవు మళ్ళీ నువ్వు ధమ్ము ధైర్యం గురించి మాట్లాడుతావు. నీకు అసలు అర్హతే లేదు , నీ ధైర్యం ఏమిటో తాడిపత్రి మరియు సింగనమల నియోజకవర్గ ప్రజలకు తెలుసు. నువ్వు చిన్న సంఘటన జరిగిన కూడా బొక్క బోర్లా పడుకుంటావు. ఇదే ఎవరో కాదు గతంలో నీ వెంట తిరిగిన కల్లూరు ప్రతాప రెడ్డే ఒక సందర్భంలో చెప్పిన మాటలు ఇవి. నువ్వు ఎంత ధైర్యవంతుడివో ఇక్కడే అర్థం అవుతుంది.

# హౌసింగ్ ఏఈ అవినీతి బాగోతం..

### పదోన్నతిపై ఇతర మండలానికి బదిలీ

### ఒకే ఇంటికి రెండు మూడు బిల్లులతో భారీ అవినీతి

### గత వైకాపా ప్రభుత్వంలో అడ్డు అదుపు లేని వ్యవహారం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న రాప్తాడు మండల హౌసింగ్ ఏఈ గా వ్యవహరించిన ఘనుడు అవినీతి అక్రమాలలో నిపుణుడుగా మారారు. ఏకంగా ఒకే ఇంటికి రెండు మూడు బిల్లులతో అవినీతి అక్రమ సంపాదనకు రారాజుగా కీర్తిని సాధించుకున్నాడు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అందిన కాడికి దోచుకుని అవినీతి రారాజుగా పేరును సాధించుకున్నాడు. ఒకే ఇంటికి రెండు మూడు బిల్లులను పెట్టి తన అక్రమ ఆర్జనతో భారీ మొత్తంలో అక్రమ సంపాదనను వెనుకేసుకొచ్చాడని ఆ మండలంలో పెద్ద ఎత్తున ప్రచారం కొనసాగుతోంది. అదేవిధంగా ప్రస్తుతం ఇతర ప్రాంతానికి పదోన్నతి పై వెళ్లపోవడంతో తమకు ఏమీ ఢోకా ఉండదంటూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడు అంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మరింత సమాచారంతో తర్వాతి కథనంలో ప్రచురిస్తాం



# జాతీయ జెండాను అవమానించిన కేతిరెడ్డి దేశద్రోహి

- వైసిపికి నేర చరిత్ర తప్ప అభివృద్ధి చరిత్ర లేదు
- రాహుల్ గాంధీకి రాజకీయ అవగాహన లేదు
-కూటమి అభివృద్ధిని చూసే వైసీపీ నుంచి చేరికలు
- మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: జాతీయ పతాకాన్ని అవహేళన చేసి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సంస్కార హీనుడయ్యారని మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ధర్మవరంలోని 18వ వార్డ్ గాంధీనగర్‌కు చెందిన సర్వేయర్ కృష్ణమూర్తి, వైసీపీ నాయకుడు జానకి కంబగిరి వారి అనుచరులు కలిసి మంగళవారం హరీష్ బాబు నేతృత్వంలో బీజేపీలో చేరారు. మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలనుకునే ప్రతి ఒక్కరికీ బీజేపీలో స్థానం ఉందని, అభివృద్ధి ఆకాంక్షతో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఓట్ల చోరీపై చర్చ లేపుతున్నా, అసలు ఈ దేశంలో ఓట్ల చోరీకి మూలకర్తలుగా ఉన్నవారు కాంగ్రెస్ నేతలేనని విమర్శించారు. ధర్మవరం నియోజకవర్గంలో చేనేత క్లస్టర్, ఆయుర్వేదిక్ కళాశాల నిర్మాణం, బత్తలపల్లి మండలంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు వంటి ప్రాజెక్టులు త్వరలోనే రూపుదిద్దుకుంటాయని, ఇది మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివృద్ధి దృష్టికోణానికి నిదర్శనమని పేర్కొన్నారు. వైసీపీ ఇప్పుడు వెంటిలేటర్‌పై ఉన్న పార్టీ అని, ఆ పార్టీకి నేర చరిత్ర తప్ప అభివృద్ధి చరిత్ర లేదని అన్నారు. ధర్మవరంలోని కేతిరెడ్డి ప్రవర్తన ఎలాంటిదో ప్రజలకు తెలిసిపోయిందని, త్వరలోనే ఊచలు లెక్కిస్తారని వ్యాఖ్యానించారు. జాతీయ జెండా గురించి కేతిరెడ్డి చేసిన వ్యాఖ్యలు సంస్కారహీనమని, దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని చులకనగా మాట్లాడటం ప్రజాస్వామ్యానికి అవమానం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మవరంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఏర్పాటు చేసిన ఎన్డీఏ కార్యాలయం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ప్రజాసేవే పార్టీ ధ్యేయమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, రూరల్ అధ్యక్షులు చంద్ర, శ్యామ్ రావు, కంచం లీలావతి, మైనార్టీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, చంద్రమౌళి, పోతుకుంట రాజు, సోమ్లా నాయక్, జూటూరు వెంకటేష్, శివశంకర్, తులసీదాస్, గంగాధర్ మహాలక్ష్మి, రాధమ్మ, నాగరత్నమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

-గోడ పత్రికలను ఆవిష్కరించిన
జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున



**రాప్తాడు మేజర్ న్యూస్ :** ఈనెల 28న ఒంగోలులో జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున ఆధ్వర్యంలో మంగళవారం రాప్తాడు లో గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ఒంగోలులో జరుగుతున్న రాష్ట్ర మహాసభలకు రాప్తాడు నియోజకవర్గం నుండి వందలాది మంది తరలి రావాలని తెలిపారు దొంగ ఓట్ల వ్యవహారంపై దేశమంతా చర్చ జరుగుతుంటే ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు, పవన్, జగన్లు దీనిపై స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో కూడా విస్తృతంగా చర్చ జరుగుతుందని, కానీ చర్చ లేని రాష్ట్రంగా ఏపీ నిలిచిందని ఎద్దేవాచేశారు. ప్రతిపక్షంలో ఉండగా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడతారని, అధికారం చేపట్టాక ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నారని అన్నారు. ఈ పదకొండేళ్ల పాలనలో మోదీ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, రైతాంగాన్ని గాలికి వదిలేశారని, ధరలు నియంత్రించలేదని, పేదరికాన్ని పోగొట్టలేదని, ఉద్యోగ కల్పన చేయలేదని, నల్లధనం వెనక్కి తేలేదని చెప్పారు. .నూతన బస్సులు కొనుగోలు చేయకుండా, తగిన సిబ్బంది నియామకం జరుగకుండా మహిళలకు ఉచిత బస్సు పథకం వలన ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు, పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని తాము చేస్తున్న పోరాటాన్ని కొనసాగిస్తామని చెప్పారు. ఒంగోల్లో ఈనెల 23 24 25 తేదీలలో జరుగుతున్న సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ , నియోజకవర్గ కార్యదర్శి రమేష్ రూరల్ మండల కార్యదర్శి నరేష్ , మండల కార్యదర్శి రవీంద్ర , ఆత్మకూరు మండల కార్యదర్శి శివ , రూరల్ మండల సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్ , మండల సహాయ కార్యదర్శి చలపతి , ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి ధనంజయ, రాము, శాఖ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓరియంటేషన్‌పై శిక్షణా కార్యక్రమం

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎన్జీవో హెూం నందు మంగళ వారం సత్యసాయి జిల్లా పురుష ఆరోగ్య కార్యకర్తల కు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో సత్యసాయి జిల్లా డిఎంఓ ఓబులు, ఏఎంఓ లక్ష్మే నాయక్ హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన హెల్త్ అసిస్టెం ట్లకు శిక్షణ కార్యక్రమా న్ని ఉద్దేశించి మాట్లా డుతూ నేషనల్ వెక్టార్ బాండ్ డిసీజెస్ కంట్రోల్ ప్రోగ్రాం లో భాగంగా ప్రతి పురుష ఆరోగ్య కార్యకర్త అంకితభావంతో విధులు నిర్వహిం చాలని, ప్రతి ఒక్కరూ దోమ పుట్ట రాదు దోమ కుట్టరాదు అనే లక్ష్యం తో విధులు నిర్వహించాలని, ప్రస్తుతము సీజన్ వ్యాధులు అధికంగా ప్రబలే అవకాశం ఉన్నందువలన లార్వా సర్వే, ఫీవర్ సర్వే విజయ వంతంగా నిర్వహించి ప్రజలకు జ్వరాల పట్ల అవగాహన కల్పించి చైతన్యవంతులు చేయాలని తెలియ జేశారు. కదిరి సబ్ యూనిట్ ఆఫీసర్ (తూర్పు) రామాం జులు, కదిరి సబ్ యూనిట్ ఆఫీసర్ (పడమర) దేవలా నాయక్ , హిందూ పురం సబ్ యూనిట్ ఆఫీసర్ శివన్న , ధర్మ వరం సబ్ యూనిట్ ఆఫీసర్ జయరాం నాయక్, పెనుకొండ సబ్ యూనిట్ ఆఫీసర్ గోపినాయక్, మడ కశిర సబ్ యూనిట్ ఆఫీసర్ సమీవుల్లా, ఎంపీహెచ్వో లు వేణుగోపాల్ రెడ్డి, గఫూర్, వెంకటేశ్వ రులు,సూపర్ వైజర్ లు, మహబూబ్ బాషా, శశిధర్ , గంగాధర్, రమణ, జిల్లాలోని హెల్త్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.



## సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్లు ఆవిష్కరణ



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలోని సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ రాష్ట్ర మహాసభల ఈ నెల 23వ తారీకు బహిరంగ సభ పోస్టర్లను సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీన రాష్ట్ర మహాసభలు సందర్భంగా ఒంగోలు పట్టణం నందు బహిరంగ సభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హిందూపురం పట్టణం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభ 23, 24, 25 తేదీలలో జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా మరియు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ, రావుల వెంకయ్య అక్కినేని వనజ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జెవి సత్యనారాయణ తదితర జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. పోస్టర్లు విడుదల చేసిన సిపిఐ నాయకులు సిపిఐ సహాయ కార్యదర్శులు ఇస్మాయిల్, మారుతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు డి.బాబు, నరసింహమూర్తి, జబీవుల్లా, చాంద్ బాషా, అన్సార్, సమివుల్లా, కమల్ భాష, జియా, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో
## జైన్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** ఇటీవల ఒంగోలు పర్వతారెడ్డి ఆనంద్ మినీ స్టేడియం లో జరిగిన 43 వ ఆల్ ఇండియా కరాటే ఓపెన్ ఛాంపియన్షిప్ 2025 పోటీలు జరిగా యి. ఈ పోటీలకు సుమారు 700 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనగా, కదిరి జైన్ పాఠశాల విద్యార్థులు కట, కుమిటే విభా గాలలో 7 గురు 14 క్యాటగిరిలో తమ ఉత్తమమైన ప్రతిభను కనుపరిచారు 14 క్యాటగిరిలో 8 బంగా రు పథకాలు, 4 వెండి పథకాలు,2 కాంశ్య పథకాలు సాధించారు. రేహాన్ బంగారు, వెండి పతకం, రబ్బాన్ వెండి, కాంస్య పతకం. జోయా ఫాతిమా బంగారు,వెండి పతకం, రీదా ముస్కా న్ రెండు బంగారు పతకాలు, జశ్వి బంగా రు, కాంస్య పతకాలు, ఆరాధ్య రెండు బంగారు పతకాలు, మహమ్మద్ ఫహీమ్ బంగారు,వెండి పతకం సాధించారు. ఈ కార్యక్రమంలో సి.ఓ.ఓ. సాగర్, ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్, విద్యార్థులకు మెడల్స్, ప్రశంస పత్రాన్ని విద్యా ర్థులకు అందజేస్తూ విద్యార్థులకు, శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ షాకిర్ కి అభినంద నలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఫారూఖ్ భాషా, హైస్కూల్ కోఆర్డినేటర్ బాలాజీ, ప్రైమరీ స్కూల్ కోఆర్డినేటర్ భాగ్య లక్ష్మి, పి.ఈ.టి. లు షాకీర్,గంగాద్రి విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పురంలో నేడు ఎన్ బి కే
## సేవా మిత్ర వాహనం ప్రారంభం

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆశీస్సులతో పుర ప్రజలకు ఎన్ బి కే సేవా మిత్ర వాహనము అందుబాటులో ఉంటుందని టిఎన్ఎస్ఎఫ్ టౌన్ అధ్యక్షులు యుగంధర్ (చింటూ) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మిత్ర వాహనము బుధవారం నుండి హిందూపురంలో అందుబాటులో ఉంటుందని ముఖ్యంగా సేవా మిత్రా ఉద్దేశం గర్భిణీ స్త్రీలకు అత్యవసర సమయాల్లో హాస్పిటల్ కి వెళ్లడానికి వీలుగా ఉంటుందని సేవా మిత్ర వాహనాన్ని అందుబాటులో తీసుకురావడం జరిగిందని సేవలు (రాత్రి 7:00 నుంచి ఉదయం 7:00) వరకు అందుబాటులో ఉంటుందని 8008091764, 6301430308 పేర్కొన్నారు.



## నిర్లక్ష్యంగా వ్యవహరించిన పట్టణ సిఐ యువరాజ్ ను సస్పెండ్ చేయాలి

### మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్ కి ఫిర్యాదు చేస్తాం

### ఎస్పీకి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ డిమాండ్

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజలను కాపాడవలసిన బాధ్యత పోలీస్ వ్యవస్థ పై ఉంది, అయితే మూడు నెలల గర్భిణి తనకు అన్యాయం జరిగిన విషయాన్ని కళ్యాణదుర్గం సిఐ యువరాజుకు విన్నవించుకొని, నన్ను రక్షించండి మహాప్రభువు అంటూ వినతి పత్రం ఇచ్చి కన్నీరు మున్నీరైన ఈ కాకి సారు కనుకరించలేదు. అయితే ఈ పోలీసోళ్ళు నాకు న్యాయం చేయరు అంటూ తన మొబైల్లో ఆడియో రికార్డ్ చేసి సూసైడ్ చేసుకొని మరణించిన శ్రావణి అట్లా నిర్లక్ష్యంగా వ్యవహరించిన పట్టణ సీఐ యువరాజును వెంటనే సస్పెండ్ చేయాలంటూ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. పట్టణంలో ఈ నెల 14న భర్త, అత్త, మామ ల వేధింపులతో, గర్భిణీ మహిళ శ్రావణి ఆత్మహత్య ఘటనపై జిల్లా ఎస్పీ జగదీష్ సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఐ డిమాండ్ చేసింది. మంగళవారం సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు మీడియాతో మాట్లాడారు. ఈ నెల 14న శ్రావణి చనిపోయే ముందు వాయిస్ రికార్డు చేస్తూ పోలీసు అధికారుల నిర్లక్ష్యం వల్లనే తాను చనిపోతున్నట్లు వెల్లడించిందని గుర్తు చేశారు. కేసును పోలీస్ అధికారులు తప్పదోవ పట్టించడం వల్లనే నేను మరణిస్తున్నానని నాకు న్యాయం జరగక పోయినా నా బిడ్డకి న్యాయం చేయండని చెప్పేసి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు.




ఇంత జరిగినా జిల్లా ఎస్పీ విచారణ చేయాకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పట్టణ సీఐ యువరాజు, ఇతర అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రావణి పలు దఫాలుగా భర్త, అత్త, మామల వేధింపులపై పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందని సకాలంలో చర్యలు తీసుకుని ఉంటే శ్రావణి బతికి ఉండేదని ఆవేదన చెందారు. శ్రావణి ఆత్మహత్య ఘటన పై సాక్షాధారాలతో జాతీయ మానవ హక్కుల కమిషన్, రాష్ట్ర మహిళా కమిషన్ , జాతీయ మహిళా కమిషన్ కి ఫిర్యాదు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలపై తీవ్రమైనటువంటి దారుణాలు చోటుచేసుకుంటున్నాయనీ, దీనిని అరికట్టాల్సి ఉందన్నారు. శ్రావణి కుటుంబానికి రూ.2లక్షలు ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారని, అటువంటి ఆలోచన విరిమించి ఆ కుటుంబానికి తగిన న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి శ్రావణి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం చెల్లించి బిడ్డకు న్యాయం చేయాలని కోరారు. మీడియా సమావేశం లో శెట్టూరు మండల కార్యదర్శి తిమ్మరాయుడు, సహాయ కార్యదర్శి ధనుంజయ, పట్టణ సహాయ కార్యదర్శి బుడెన్, కళ్యాణదుర్గం రూరల్ మండలం సహాయ కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులలో పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం మరియు గుంతకల్లు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి లీనా వసుంధర మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వాడుకోవాలని క్షుణ్ణంగా వివరించడమైనది. అధిక పెట్టుబడిని తగ్గించుకునేలా భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను రైతులు పొలాల్లోని పంటలకు వినియోగించాలని తెలపడం అయినది. అదేవిధంగా జీవన ఎరువులు అయినా ట్రైకోడెర్మో విడిచి సుడోమోడార్ వంటి ఎరువులను రైతులు విరివిగా వాడాలని తెలిపారు. వేరుశనగ పంటలలో జొన్న, మొక్క జొన్న పంటలను కంచి పంటలుగా ఆముదమును ఎరాపంటగా వేయడం వలన పంటలకు ఆశించే చీడ పీడల ఉధృతి తగ్గుతుందని, దీనివలన పురుగుమందులు వాడకం తగ్గించవచ్చునని తెలిపారు. వేరుశనగ పంటలో రక్షణ చర్యలపై, జిప్సం వాడకంపై రైతులకు వివరించడం జరిగింది. ఎకరాకు 200 కేజీలు 40 నుంచి




45 రోజుల పంటకు విత్తుకోవాలని తెలియజేశారు. బ్యాంకుల్లో రుణాలు కలిగిన రైతులు ఈ నెల 31వ తేదీ వరకు ఆఖరు తేదీ ఉంది, కనుక లోన్ తీసుకున్న రైతులు బ్యాంకులను సంప్రదించి పంటల బీమా ప్రీమియంను చెల్లించుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నానో యూరియా, నానో డిఏపీలను రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏ భార్గవి, ఎంపీఈవో నాగరాజు, రైతులు శ్రీనివాసులు, లింగమయ్య, కృష్ణ, వసంత్, రామలింగ రెడ్డి, గంగాధర్, ఇన్సూరెన్స్ ప్రతినిధి షఫీ, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.




## ఈ పంట నమోదు నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి

### డోనేకల్, కడదర బెంచి గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**విడపనకల్, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా రైతులు ఖరీఫ్ లో భాగంగా సాగుచేసిన పలు రకాల పంటల వివరాలను ఈ పంట నమోదులో నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. మండలంలోని డోనేకల్, కడదర బెంచి గ్రామాల్లో ఏవో హెచ్ పెన్నయ్య ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాత సుఖీభవ లబ్ధి పొందని బాధిత రైతులు ఆగస్టు 20వ తేదీ వరకు తమ వినతి సమర్పించే అవకాశం ఉందని గుర్తు చేశారు. బ్యాంకులో రుణం తీసుకున్న రైతులు ఆగస్టు 30వ తేదీ వరకు బీమా ప్రీమియం చెల్లించుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని గుర్తు చేశారు. గ్రామంలో రైతులు సాగుచేసిన మొక్కజొన్న పంట పొలాన్ని ఏవో హెచ్ పెన్నయ్య రైతులతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం మొక్కజొన్న కంకి దశలో ఉందని, ఈ దశలో యూరియా 20 కేజీలు, పొటాషి 10 కేజీలు చొప్పున పై పాటుగా ఎరువులను వేసుకుంటే దిగుబడి ఎకరాకు 40 క్వింటాళ్లు వచ్చే అవకాశం ఉందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించాలి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా కురిసిన అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిశీలించి, నష్ట నివేదికను సిద్ధం చేసి బాధిత రైతులకు పరిహారం అందే విధంగా సత్వర చర్యలు చేపట్టాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం ప్రాంతీయ అధ్యక్ష కార్యదర్శులు సురేష్, పెద్ద ముష్టురు వెంకటేశులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ శివారు హెూతూరు రహదారి వెంబడి వర్షాలకు దెబ్బతిన్న పంటలను రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా మండలంలోని అనేక ప్రాంతాల్లో ఖరీఫ్ లో భాగంగా సాగు అయిన పంటలు పూర్తిగా నీట మునిగి దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక వర్షానికి కంది పంట నీట మునిగి కుళ్లిపోయినట్లు తెలిపారు. వేరుశనగ తో పాటు ఇతర పంటలు అధిక వర్షానికి నష్టపోయే పరిస్థితి నెలకొందని గుర్తు చేశారు. వ్యవసాయ అధికారులు తక్షణమే దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్ట నివేదికను సిద్ధం చేయాలని డిమాండ్ చేశారు. పంటలు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం, పంటల బీమా మంజూరుకు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు సుంకన్న, వన్నూరు స్వామి, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల రక్షణ కవచం ఆర్డిటి

### మన ఆర్డిటిని మనమే రక్షించుకుందాం

### ఆత్మకూరులో సేవ్ ఆర్డిటి కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలో బడుగు బలహీన వర్గాల హృదయాల్లో చిరస్మనీయంగా నిలిచిన ఆర్డిటి సంస్థ సేవలు మరువలేనివని ఆత్మకూరు మండల వైఎస్ఆర్సిపి దళిత నాయకులు ఎగ్గిడి వన్నరప్ప పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన సేవ్ ఆర్డిటి ర్యాలీ కార్యక్రమంలో వైసిపి దళిత నాయకులు ఒన్నూరప్ప, కంటెన్న గారి వెంకటేశులు, ఓబి టైలర్ వెంకటేశులు, సిపిఐ లజిల్లా నాయకులు నీళ్ల పాల రామకృష్ణ పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎస్సై లక్ష్మణరావు, పోలీసుల బృందానికి వినతి పత్రం సమర్పించారు. ఎన్నో ఏళ్లుగా జిల్లాలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ పేతురుత్వంలో ఆర్డిటి సంస్థ నెలకొల్పి, జిల్లాలోని ఎస్సీ ఎస్టీ పై బీసీ, బలహీనవర్గాల ప్రజల కోసం, విద్య వైద్య సదుపాయాలు ఏర్పాటు చేస్తూ గృహ నిర్మాణాల కార్యక్రమం చేపడుతూ, పేద బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలిచిన ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం విరుద్ధంగా వ్యవహరించడం మంచిది కాదని, తాత్కాలికంగా సేవలు అందిస్తున్న రాజకీయ పార్టీలు, శాశ్వతంగా సేవలు అందించే ఆర్డిటి సంస్థ లాంటి సంస్థలను ఉద్దేశంగా దెబ్బతీయడం, బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి కమ్యూనిటీ టీచర్లు నరసింహులు, పద్మ శేఖర్, ఎగ్గిడి పెద్దన్న, నాలుగో వార్డ్ మెంబర్ ఈశ్వరయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు తిక్కస్వామి, రమేష్, దళిత యువకులు, దళిత పెద్దలు తదితరులు పాల్గొని ఎస్సై లక్ష్మణరావు కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా నాయకులు నీళ్లపాల రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి ఆర్థిక సంస్థకు నిధులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పేద బడుగు వర్గాల విద్యార్థులు, పేదల సేవల పట్ల అంకితభావం ఉంటే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఆర్థిక సంస్థకు యధావిధిగా కొనసాగేందుకు అనుమతి ఇవ్వాల్సింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్ రావుతో పాటు, ఏఎస్ఐ దస్తగిరి, ఐడి పార్టీ కానిస్టేబుల్ కృష్ణమూర్తి, పోలీసుల సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవతో రైతులకు ఊరట

### వర్షంలో కూడా సాగిన అన్నదాత సుఖీభవ - భారీ ట్రాక్టర్లతో ర్యాలీ

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టినటువంటి సూపర్ సిక్స్ హామీల్లో ఒకటి అయినా అన్నదాత సుఖీభవను కూటమి ప్రభుత్వం అన్నదాత రైతుల ఖాతాలోకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నగదును అందజేస్తున్నామని మండలంలో ప్రభుత్వ వైపు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు అన్నారు.




కనేకల్లో అన్నదాత సుఖీభవ సూపర్ సక్సెస్ సందర్భంగా 300 ట్రాక్టర్ ర్యాలీని మంగళవారం నిర్వహించారు. స్థానిక సాయిబాబా గుడి వద్ద నుండి స్థానిక కిందిగేరి వరకు కొన్ని వందల ట్రాక్టర్లతో కాలువ శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రాయదుర్గం నియోజకవర్గం అన్నదాత సుఖీభవ కింద సుమారు 30 కోట్లు రాగా కనేకల్ మండలానికి ఒక్కటే 7 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలోకి జమ చేసామని తెలిపారు. అంతేకాకుండా ఆ రైతులకు ఏ కష్టం వచ్చినా కూడా ముందుండి ఆ సమస్యకు పరిష్కారాన్ని చూపుతానని తెలిపారు. గతంలో కనేకల్ శ్రీ చైతన్య శ్వర వడియారు చెరువుకు నీళ్లు రావాలంటే చాలా ఇబ్బందికరంగా ఉండేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తుంగభద్ర డ్యాం అధికారులతో మాట్లాడి సకాలంలోనే మంచి నీటిని కనేకల్ బడియా చెరువుకు తెప్పించామని తెలిపారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలలో ప్రస్తుతం నాలుగు హామీలు అమలులో ఉన్నాయని తల్లికి వందనం ఉచిత గ్యాస్ ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాతా సుఖీభవ కింద సంవత్సరానికి 20వేల రూపాయలను అందజేస్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ లోని భాగంగా నాలుగు పనులు పూర్తి చేశామని ఇంకా రెండు మిగిలి ఉన్నాయి అని తొందరలో యువతకు ఇచ్చిన మాటను కూడా నిలబెట్టుకుంటామని ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంకు అధ్యక్షులు కందూరు చంద్రశేఖర్ గుప్తా, రూరల్ బ్యాంక్ అధ్యక్షులు వాల్మీకి నాగార్జున, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్, శర్మన్న గౌడ కన్వీనర్ లాలెప్ప, మార్కెట్ యార్డ్ సభ్యులు చాంద్ భాష, తెలుగుదేశం కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## కొండూరు వ్యవసాయ సహకార పరపతి సంఘంలో యూరియా పంపిణీ

లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కొండూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు మంగళవారం రైతులకు అవసరమైన యూరి యాను పంపిణీ చేశారు. యూరియా పంపిణీ చేసే సమ యానికి డిబిటీ ఆన్లైన్ నందు కొన్ని సాంకేతిక సమస్యల వలన ఇదివరకే యూరియా తీసుకున్నట్టుగా నమో దు కావడం గుర్తించి, వెంటనే సమస్యను పరిష్కరించినట్లు కొండూరు వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నరసింహులు తెలిపారు .ఈ సందర్భంగా 12.6 క్వింటాళ్ల యూరియా ను రైతులకు పంపిణీ చేశారు. 18 న సాంకేతిక సమస్య వలన యూరియాను పొంది న రైతులకు 19వ తేదిన యూరియా పంపిణీ చేశారు. పై పంపిణీ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ లత మాట్లాడుతూ మండ ల వ్యాప్తంగా ఉన్న ఆర్ఎస్కే ల ద్వారా ఇప్పటివరకు 88 టన్నుల యూరియా ను పంపిణీ చేశామని తెలియజేశారు .ఇప్పుడు కూడా మండలం లోని అన్ని ఆర్ఎస్కే ల ద్వారా కొత్తగా ఇండెంట్లు పెట్టి తగినంత యూరియా ను రైతులకు అందు బాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ అభిరామ్ ,పిఎ సిఎస్ సీఈవో కృష్ణారెడ్డి, కొండూరు వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నరసింహులు మండల రైతులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలోని విభాగాలు ఆకస్మిక తనిఖీ

### – విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవు

### – ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా



అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా , వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్, మెడికల్ కళాశాల నేషనల్ మెడికల్ కమిషన్ కోఆర్డినేటర్ డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్ ల తో కలిసి మెడికల్ కళాశాలలోని పెథాలజీ, మైక్రో బయాలజీ, ఫార్మకాలజి, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాలను ఆకస్మిక తనిఖీ చేసి డాక్టర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ హాజరు పట్టిలను క్షుణ్ణంగా పరిశీలించి అందరూ విధులకు హాజరయ్యారా లేదా, సెలవు చీటీలు పెడుతున్నారా లేదా, పని మీద బయటకు వెళ్తున్నప్పుడు మూమెంట్ రిజిస్టర్లో సంతకాలు చేస్తున్నారా లేదా అని క్షుణ్ణంగా పరిశీలించి మాట్లాడుతూ అందరూ బాధ్యతాయుతంగా ప్రభుత్వ ఉద్యోగాన్ని నిర్వహించాలని కష్టపడి పనిచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మంచి పేరు తీసుకువచ్చేలా ప్రజల మన్నలను పొందేలా ఉద్యోగం నిర్వహించాలని తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థుల పరిశోధన పత్రాలు కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. డిపార్ట్మెంటులోని లోటుపాట్లను కూడా వీలైనంత త్వరలో వైద్య విద్యాసంచాలకులతో మాట్లాడి అవసరమైనటువంటి సదుపాయాలను కలిగిస్తామని తెలిపారు.
అన్ని డిపార్ట్మెంట్లో పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

## కుక్కల సమస్యకు పరిష్కారం చూపండి

### – నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలో ఉన్న కుక్కల సమస్యకు పరిష్కారం చూపాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సిడిఎంఏ సంపత్ కుమార్ కు వినతిపత్రం అందించారు.నగర పర్యటనకు విచ్చేసిన సిడిఎంఏ సంపత్ ను నగర మేయర్ మహమ్మద్ వసీం మర్యాద పూర్వకంగా కలిసిశారు. ఈ సందర్భంగా నగరంలో కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందువల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గతంలో డంపింగ్ యార్డ్ లో ప్రత్యేకంగా కుక్కలను అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కు తరలించి నియంత్రణ చర్యలు చేపట్టామని కొన్ని కారణాల వల్ల ప్రస్తుతం ఆ పక్రియ ఆగిపోవడంతో నగరంలో కుక్కల బెడద అధికమవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశంలో సభ దృష్టికి తీసుకువచ్చారని, పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని మేయర్ వసీం కోరారు. మేయర్ వెంట కార్పొరేటర్లు శ్రీనివాసులు, ఇషాక్, కమల్ భూషణ్, వైసీపీ నాయకులు చింతకుంట మధు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణం, రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

### – సిపిఎం ఆధ్వర్యంలో రెండోరోజు కొనసాగిన రిలే దీక్షలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని గుంతల మాయమై, అధ్వానంగా మారిన రోడ్లను బాగు చేయాలని, తపోవనంకు వెళ్లే దారిలో ఉన్న రిషిత పబ్లిక్ స్కూల్ దగ్గర బ్రిడ్జి నిర్మించాలని ,నడిమి వంక సైడ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సి పి ఎం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండో రోజు కొనసాగాయి. ఈ దీక్షకు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఎక్కడ చూసినా రోడ్లన్నీ గుంతలు ఏర్పడి ప్రజలు రోడ్డు ప్రమాదాలు, అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్న అధికారులు ,పాలకులు చెల గాటం ఆడుతున్నారని విమర్శించారు. నగరంలో నివసిస్తున్న ప్రజల పైన విపరీతమైన పన్నులను వసూలు చేస్తున్న ప్రభుత్వం ప్రజలకు మౌలిక వసతులను కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. మున్సిపాలిటీ బడ్జెట్లో ఒక్క శాతం ఖర్చు ఈ బ్రిడ్జి కోసం నిర్మిస్తే సమస్య పరిష్కారం అయ్యే దానికి పాలకులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు .ఇప్పటికైనా రిషిత పబ్లిక్ స్కూల్ దగ్గర బ్రిడ్జిని, తపోవనం పోవు దారిని బాగు చేయాలని నడిమి వంక సైడ్ వాల్ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సిటిజెన్ ఫోరం నాయకులు రాజమోహన్ మాట్లాడుతూ నడిమి వంక సైడ్ వాల్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో గతంలో వరదలు వచ్చి అనంతపురం నగరం లో నివసిస్తున్న ప్రజలు ఎంత ఇబ్బందులు పడ్డారో పాలకులు తెలియదా అని విమర్శించారు .నిరాహార దీక్షలు చేస్తున్న సమయంలోనే తపోవనం నుండి శాంతినగర్ పోవు టు వీలర్



లో ప్రయాణిస్తున్న వాహన దారుడు రిషిత పబ్లిక్ స్కూల్ దగ్గర ఉన్న బ్రిడ్జి మీద నుండి మురికి నీరులో పడిపోయిన సంఘటన నిరాహార దీక్షలో ఉన్న మేధావులకు సిపిఎం ఆందోళన చేయడంలో ఎంతో న్యాయం ఉందని చెప్పారు. నడిమి వంకలో పడిపోయిన వాహన దారుని సిపిఎం పార్టీ కార్యకర్తలు రక్షించి వాహనాన్ని బయటకు తీయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు బాలు, ఆవాజ్ కార్యదర్శి వలి, మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త తిరుపాలు, సీనియర్ పాత్రికేయులు రమేష్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు దీక్షలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, నగర నాయకులు ప్రకాష్, వెంకట్ నారాయణ, ఇర్ఫాన్, రాజు ,శీన, లక్ష్మీ నారాయణ , లక్ష్మి నరసమ్మ, శంకర ,హాజీ వలీ, పాల్గొన్నారు.

# దివ్యాంగుల పింఛన్ లబ్ధిదారుల్లో టెన్షన్

### – 98 మంది అనర్హులకు నోటీసులు జారీ

అగళి మేజర్ న్యూస్: మండలంలోని దివ్యాంగుల పింఛన్ లబ్ధిదారుల్లో టెన్షన్ మొదలైంది. ఇటీవల దివ్యాంగుల పింఛన్ లబ్ధిదారులకు చెందిన ధ్రువీకరణ పత్రాలను రీ వెరిఫికేషన్ పేరిట తనిఖీ చేసి మండల వ్యాప్తంగా అనర్హులైన 98 మంది దివ్యాంగుల పింఛన్ లబ్ధిదారులకు అధికారులు నోటీసులు జారీచేశారు ఇందులో భాగంగా ఇనగలూరులో 15, రావుడిలో 21, హల్లికెరలో 6, మధుడిలో 3,ఇరిగేపల్లిలో 5 కోడిపల్లిలో 7, అగళిలో 14, రాగి లింగన పల్లిలో 8, పీ బ్యాడిగెరలో 11, నరసాంభూ దిలో 8 మొత్తం మండల వ్యాప్తంగా 98 దివ్యాంగ పింఛన్లను రద్దు చేశారు. దీంతో వచ్చే సెప్టెంబర్ నెల పింఛన్ డబ్బులు నిలి పివేస్తున్నట్లు నోటీసులు అందజేశారు. నోటీసులు అందుకున్న దివ్యాంగులు ఆలోచనలో పడ్డారు. ఇన్ని రోజులు పింఛన్ డబ్బులపైనే ఆధారపడి జీవించామని ఇకపై పింఛన్ డబ్బులు రాకపోతే ఎలా బ్రతకాలని భయాందోళనకు గురి అవుతున్నారు. రామాపురం గ్రామానికి చెందిన మాదిగ వడ్డగేరమ్మ 72 శాతం వికలాంగత్వంతో రెండు కాళ్లు చొచ్చుబడిపోయి నడవలేని స్థితిలో అవివాహిత గా ఉంటూ,తను సొంతంగా దైనందిన కార్యక్రమాలు కూడా చేసుకోలేని పరిస్థితిలో ఉంది. ఇన్ని రోజులు ఆమె తల్లిదండ్రులు ఆమె బాగోగు లు చూసుకునేవారని వారు కూడా ఇటీవల చనిపోయారని ప్రస్తుతం తన ఇంటిలో ఆమె ఒంటరి స్త్రీగా ఉంటూ అన్నం వండుకోలేక అనేక ఇబ్బందులు పడుతూ కూటమి ప్రభుత్వంపై శాపనార్థాలు పెడుతున్నది. తనకి ఎవరూ దిక్కు లేర ని ఇలాంటి సమయంలో తనకు పింఛన్ నిలిపివేశారని ఎంపీడీవో రాజేంద్ర ప్రసాదుతో చెప్పుకుంటూ కంటతడి పెట్టింది. ఆలూడి





గ్రామానికి చెందిన రఘునాథ్ 81 శాతం వికలాంగత్వం ఉన్న అధికారులు నోటీసులు జారీ చేశారని సంఘంలో అప్పు చేశానని వచ్చే నెల పింఛన్ రాకపోతే నాకు ఆత్మహత్యే శరణ్యం అని విలేకరులతో దివ్యాంగుడు రఘు వాపోయాడు.ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పింఛన్ లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందవద్దని, అనర్హులుగా నోటీసులు తీసుకున్న వారు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి అర్జీని సమర్పించాల్సి ఉంటుందన్నారు. వారి అర్జీలను పింఛన్ పోర్టల్ లో నమోదు చేసి మళ్లీ సదరం క్యాంపుకు ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుని 40 శాతం కన్న ఎక్కువ వికలాంగత్వం ఉన్నట్లు ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటే మళ్ళీ పింఛన్ కొనసాగుతుందని తెలిపారు. నోటీసులు పొందిన దివ్యాంగులు సుమారు 30 మంది మంగళవారం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి ఎంపీడీవోకు అర్జీలు సమర్పించారు.

# గార్లదిన్నె మండల ఏపీటీఎఫ్ శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : ఏపీటీఎఫ్ గార్లదిన్నె మండల శాఖ కార్యవర్గ సమావేశం అనంతపురం ఉపాధ్యాయ భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్, ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షురాలు గాయత్రి , సహాయ అధికారిగా రాష్ట్ర కౌన్సిలర్ సర్దార్ వలి హాజరయ్యారు. గార్లదిన్నె ఎపిటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులుగా ఎస్ ఎల్ ఎన్ ప్రసాద్, గౌరవ సలహాదారులుగా సి. నాగరాజు, మండల అధ్యక్షులుగా బి. పర్వతయ్య , ప్రధాన కార్యదర్శిగా మహేష్ , జిల్లా కౌన్సిలర్ లుగా రంగనాయకులు, కోటి గారి వన్నప్ప , గ్రేస్ విమలమ్మ, అనిల్ కుమార్ , నారాయణ స్వామి, మండల ట్రెజరర్ గా బి. బలరాముడు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు గాయత్రి, రాష్ట్ర కౌన్సిలర్ సర్దార్ వలి మాట్లాడుతూ.. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పరీక్ష విధానం చాలా అస్తవ్యస్తంగా ఉందనీ, పాత విధానాన్నే కొనసాగించాలని, పెండింగ్ లో ఉన్న డిఎ లు, ఐఆర్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# గ్రామాల అభివృద్ధి ప్రధాని మోడీతోనే సాధ్యం..
## బిజెపి మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి



శింగనమల,మేజర్ న్యూస్ :గ్రామాల అభివృద్ధి బిజెపి పార్టీ ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమవుతుందని బిజెపి మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి తెలియజేశారు. శింగనమల మండలంలోని చిన్నజలాలపురం గ్రామంలో బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇంటింటికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసినట్లు బిజెపి మండల అధ్యక్షులు ఓబిరెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టాక దేశంలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుక వచ్చారని తెలిపారు.దేశ వ్యాప్తంగా రేషన్ కార్డు దారులందరికి ఉచిత బియ్యం అందిస్తున్నారని తెలియజేశారు.ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు తెలియజేశారు.మోడీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేలా చర్యలు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మానవతి వెంకటయ్య ,మల్లెల శ్రీనివాసులు,మదిరేపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా టోర్నీకి హరీష్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : కదిరిరూరల్ పరిధి లోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగా టోర్న మెంట్ కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎం.ఎస్. కిరణ్ తెలిపారు. సోమవారం గుంత కల్లులోని మంటోస్సరి పాఠశాలలో జరిగిన ఉమ్మడి అనంతపురం జిల్లా యోగా క్రీడాకారుల ఎంపిక జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ ఎంపికలో తమ పాఠ శాల నుండి 18 మంది క్రీడాకారులు పాల్గొ నగా, వారిలో 8వ తరగతి చదువుతున్న ఆశ్రిత, 9వ తరగతి చదువుతున్న సి. రేవంత్, ఎస్. భాను ప్రసాద్ నాయుడు, ఎస్. గోవర్ధన్ లు ప్రతిభ కనబరిచారని వివ రించారు. సెప్టెంబర్ 5 నుండి 7వ తేదీ వరకు తాడేపల్లిగూడెం, ద్వారక, తిరుమలలో జరిగే రాష్ట్రస్థాయి యోగా పోటీలలో వీరు పాల్గొంటారని చెప్పారు. మంగళ వారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటుచేసి ఎంపికైన క్రీడాకారులను ప్రిన్సిపాల్ ఆశీర్వ దిస్తూ చదువుతో పాటు క్రీడల్లో ఇంకా ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యోగా శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ఖాదర్ వలీ, ప్రసన్న కుమార్ లకు అభినందనలు తెలి యజేశారు. సహకరిం చిన యోగా కమిటీ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మంలో ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయితీ రాజ్ మినిస్ట్రీరియల్ అసోసియేట్ ప్రెసిడెంట్‌కు ఘన సన్మానం



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణం లోని ఎంపీ యుపిఎస్ 4వ వార్డ్ లో మంగళవారం మడకశిర మండల యుటిఎఫ్ అధ్యక్ష గౌరవ అధ్యక్షులు మాలింగప్ప అదేవిధంగా నరసింహమూర్తి ఆధ్వర్యంలోనూతనంగా ఎన్నిక కాబడిన పంచాయతీ రాజ్ మినిస్ట్రీయల్ అసోసియేట్ ప్రెసిడెంట్ రాయుడు కు శాలువాలు కప్పి, పూలమాలలువేసి ఘనంగా సన్మానించారు. పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ కు నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కౌసర్ బేగం, జిల్లా కమిటీ సభ్యుడైన సిగ్మతుల్లా ను అదేవిధంగా కార్యవర్గ సభ్యులకు వారు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా యూటీఫ్ గౌరవ అధ్యక్షులు శ్రీ కే. భూతన్న, జిల్లా కార్యదర్శి నరసింహప్ప మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు 15 నెలలు పూర్తి అయిన ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్స్ కు న్యాయం చేయలేకపోవడం చాలా బాధాకరమన్నారు. సీఎం నారా చంద్రబాబునాయుడు వెంటనే పిఆర్సి కమిటీని వేసి సిఫార్సులు వచ్చే లోపు సత్వరమే ఐఆర్ ను విడుదల చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ యూటీఫ్ నాయకులు.దత్తాత్రేయ,. వేదాచలం, కదురన్న, సురేష్, రవికుమార్ ,కుల్లాయప్ప పాల్గొన్నారు.

# పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు



అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలోని మహ మ్మదాబాద్ సచి వాల య పరిధిలో వ్యవసాయ అధికారి చైతన్య ,మండల వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు. రైతుల కు వేరుశనగ, మొక్క జొన్న, సజ్జ, ఇతర పంటలలో మేలైన యాజమాన్య పద్ధతుల గురించి వివ రించారు. వేరుశనగ లో 45 తర్వాత జిప్సం వేయడం వలన గింజ నాణ్యత, నూనె శాతం పెంచవచ్చును అదేవిదంగా సూక్మధాతులోపం నుండి అరికట్టవచ్చన్నారు. వర్షాలు పడుతున్నం దు వల్ల లద్దెపురుగు తాకిడి ఎక్కువగా ఉంటుంది. పురుగు నివారణకు నోవా లిరాన్, లంబ్డాసైహే లోత్రిన్, బెనోజో తే వంటి మందులు పిచి కారీ చేసి నివారించ వచ్చున్నారు. మొక్క జొన్న లో కత్తేర పురు గు వలన దిగుబడి పై ఎక్కువగా ప్రభావం చూపుతుంది. ఈ పురుగు నివారణకు ఫోరేట్ గుళికలు లేదా పై మందును మొక్కల సుడిలో వేసి నివారిచ వచ్చు చెప్పారు. రైతులు ముఖ్యం గా ఒకే పంట కాకుండా పంట మార్పిడి చేయ డం వలన పురు గులు, తెగుళ్ల కొంతవరకు అరికట్ట వచ్చు అలాగే నెల కూడ సారవంతం అవుతుందని తెలియ జేసారు. ఏఈవోతో పాటు రైతులు, రైతు సేబాకేంద్రం సిబ్బంది, పాల్గొన్నారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

**- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



**మడకశిర, మేజర్ న్యూస్:** చంద్రబాబు పాలనలో కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలవడంతో వారి కళ్ళల్లో ఆనందం కనిపిస్తోందని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తెలిపారు. స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయంలో మంగళవారం అర్హులైన లబ్ధిదారులకు వారు చెక్కులను అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని 31మంది లబ్ధిదారులకు రూ.11,75,139 విలువ చేసే చెక్కులను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వైసీపీ ఐదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి పేదలకు అండగా నిలబడిన దాఖలాలు లేవన్నారు.. కేవలం పప్పు బెల్లాల్లా అక్కడక్కడ పథకాలు నామమాత్రంగా అందించి ప్రచారాన్ని హోరెత్తించి తానే గొప్ప అని జగన్మోహన్ రెడ్డి ప్రచారం చేసుకున్నారన్నారు. గతంలో చంద్రబాబు పేదలకు ఇచ్చిన మెరుగైన సంక్షేమ పథకాలన్నింటినీ అడ్డగోలుగా రద్దు చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రజలను ఆర్థికంగా అణగదొక్కాడన్నారు. కేవలం తాను ఇచ్చే పథకాలపై ప్రజలు ఆధారపడేలా కుట్రపూరితంగా వ్యవహరించాడన్నారు. సీఎంఆర్ఎఫ్ అనేది పేదలకు అందని ద్రాక్షగా మార్చిన నీచ చరిత్ర జగన్మోహన్ రెడ్డిదేనని వారు తెలిపారు.. ఐదేళ్ల వైసీపీ పాలనలో నరకం అనుభవించిన ప్రజలు జగన్మోహన్ రెడ్డిని 11సీట్లకే పరిమితం చేసి , తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చోబెట్టారన్నారు. కానీ ప్రస్తుతం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని తిరిగి పునరుద్ధరించిందని ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధిని అడిగిన వెంటనే అందిస్తున్నారని వారు తెలిపారు. దీనివల్ల పేద ప్రజలు తమ అవసరాలను తీర్చుకుని ఆర్థికంగా బలపడుతున్నారని. సీఎంఆర్ఎఫ్ చెక్కులు తీసుకున్న ప్రతి కుటుంబం నేడు ఆనందంగా ఉందన్నారు.. చంద్రబాబు కూటమి ప్రభుత్వానికి పేదల అండ ఇలాగే కొనసాగుతుందన్నారు..ఈ రాష్ట్రంలో పేదరికమే లేకుండా చేయాలనేది చంద్రబాబు లక్ష్యం అని ఎం.ఎస్.రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచితిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులపై పని భారం తగ్గించాలి

**- డీఎల్‌డిఓకు పంచాయతీ కార్యదర్శులు వినతి**



కదిరి టౌన్, మేజర్ న్యూస్: గ్రామస్థాయిలోని పంచాయతీ కార్య దర్శులపై ప్రభుత్వం పని భారం, పని ఒత్తిడి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నామని తమపై పని ఒత్తిడి తగ్గించాలని మంగళ వారం కదిరి డిఎల్డిఓ వెంకటరమణ కు, ఎంపీడీవో కార్యాలయంలో అధికారు లకు పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ రామ మోహన్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐ వి ఆర్ ఎస్ కాల్స్ కేవలం జిల్లా కార్యాలయ నిర్వహణ నిబంధనల మేరకు పని వేళలు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు అవగాహన కార్యక్రమాలు నిర్వ హించే విధంగా ఐవీఆ ర్ఎస్ కార్యక్రమంపై పనిచేసే వేళలు మార్పు చేస్తూ ఐవీఆ ర్ఎస్ కాల్స్కు అను బంధంగా వీడియో కాల్స్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సెలవు రోజులు, పండుగ రోజులలో వివిధ సర్వేల పేరుతో పంచాయతీ కార్యద ర్శులు పని చేయాల నడం ద్వారా పంచా యతీ కార్యదర్శులు తగిన విశ్రాంతి లేక మానసిక, అనారోగ్య సమస్యల పాలవు తున్నారని వాపో యారు. గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్య క్రమాల నిర్వహణకు పనితీరుకు ఐవిఆర్ కాల్స్ పలితాల ఆధా రంగా గ్రామస్థాయిలో సరైన పారిశుద్ధ్య కార్య క్రమాలు నిర్వహించ లేదని, ఐవిఆర్ఎస్ కాల్స్కు సానుకూల ఫలితాలు రాలేదన్న నేపంతో పంచాయతీ కార్యదర్శులను బాధ్యులను చేయడం భావ్యం కాదని తెలిపారు. స్వామిత్ర పథకం ఐవిఆర్ఎస్ కాల్స్ అమలు నిత్య పంచాయతీ కార్య దర్శుల అందర్నీ సచి వాలయ సర్వేలు, బిఎల్ఓ విధులు నుం చి తక్షణమే మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ స్థాయిలో దినసరి కనీస అవస రాలను పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు కూడా నిధులు లేనం దున, 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆలోచనలు మేరకు గ్రామ పంచాయతీ ఉన్నతీకరణ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి స్వీకరించిన శ్రేణుల ఆధారంగా పంచాయతీ కార్య దర్శులు అందరికీ యుద్ధ ప్రాతిపదికన పదోన్నతులు కల్పిం చాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పంచాయతీ కార్య దర్శులు మునాఫ్, ఆనంద్, నరసిం హులు, కేదార్, సంయుక్త , సంజన, పద్మశ్రీ పాల్గొన్నారు.

# పనితీరు మెరుగుపరచుకోరా? : ఈఓఆర్‌డి



అమడగూరు, మేజర్ న్యూస్:ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ.. సమయపాలన పాటించకుండా విధులకు హాజరవుతున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ వో ఆర్ డి రాజశేఖర్ పంచాయతీ కార్య దర్శులు కార్యదర్శులకు హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులు అధికారులతో సమావేశం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన సమావేశానికి కదిరి డిఎల్ డి ఓ అధికారి స్పందించి, ఆమడగూరు సచివాలయాన్ని హాజరై అన్ని గ్రామ పంచాయతీల సచివాలయాల సిబ్బంది ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సచివాలయ ఉద్యోగులు సమయ పాలన పాటించలేదంటూ ప్రజలు తీవ్ర ఆరోపణలు వ్యక్తం చేయడంపై అధికారుల పై వారు మండిపడ్డారు. కార్యాలయానికి అధికారులు చేరుకోకపోవడంతో రైతులు, విద్యార్థులు సంతకాల కోసం పనిగా ఉదయం నుంచి సాయంత్రం వరకు పడికాపులు కాయాల్సి వస్తోందని, ఇకపై ప్రజల కు ఇబ్బందులు కలగజేస్తే చర్యలు తీసుకుంటా మన్నారు. అధికారులు వచ్చి రిజిస్టర్లు సంతకాలు చేసి వెళ్తున్నారని తమ దృష్టికి వచ్చిందని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని హెచ్చ రించారు.

## వికలాంగుల పెన్షన్లు యధావిధిగా కొనసాగించాలి

### – విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్..



కూడేరు మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటిమి ఏర్పడి టిడిపి ఎన్నికలహామీలో భాగంగ వికలాంగుల పెన్షన్ 6,000, 10,000, 15,000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిఅధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు పెన్షన్ పెంచి రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల సోదరులందరికీ పెన్షన్లు మంజూరు చేయడంతో వికలాంగులు వారి కుటుంబాలలోఎంతో సంతోషంగ వారి కుటుంబ సభ్యులు వికలాంగులు లాగా కాకుండా ఎంతో ప్రేమ ఆప్యాయతతో వికలాంగులను బాగా ఆదరించి వారి బాగుబోగులు చూసుకుంటున్న వికలాంగుల కుటుంబ సభ్యులు కి వికలాంగులకు పిడుగులాంటిరీసర్వే అనే పేరుతో దాదాపుగ 10,15 సంవత్సరాల నుండి పెన్షన్ తీసుకుంటున్న వికలాంగులను రీ సర్వే పేరుతో అర్హతలేదని పెన్షన్ తీసేయడం సరైంది కాదని, తక్షణమే ఈ సర్వేని రద్దుచేసి యధావిధిగ పెన్షన్లు ఇవ్వాలన్నారు.

## రెవిన్యూ సహాయకుడు ఆత్మహత్యాయత్నం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల తహసిల్దార్ కార్యాలయ పరిధిలోని ఓరువాయి గ్రామ రెవెన్యూ సహా యకులు రంగస్వామి మంగళవారం అధికారులు ముందు గడ్డి మందు తాగి ఆత్మహ త్యాయత్నానికి పాల్పడ్డారు. అక్కడ ఉన్న కార్యాలయ సిబ్బంది దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య చికిత్సకేంద్రానికి తీసుకువెళ్లి తక్షణ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం కదిరి ప్రభుత్వ ఆసుప త్రికి తీసుకెళ్లగా వారు అనంతపూర్ కు రెఫర్ చేసినట్లు తెలిపారు. ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ రంగస్వామి మాట్లాడుతూ తమకు న్న భూమిలో కొంత రికార్డుల నుండి తొలగించి మరి ఒకరికి ఎక్కించారని, తమకు న్యాయం చేయాలని ఎన్నిసార్లు అధికారులకు విన్నవిం చుకున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని. అధికారుల తీరుపై విసుగు చెంది ఆత్మహ త్యాయత్నానికి పాల్పడ్డానన్నారు. ఇప్పటి కైనా అధికారులు రికార్డులు పరిశీలించి తమకు న్యాయం చేయాలని విన్నవించు కున్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సిద్ధన్నగారిపల్లి సమీ పాన సోమవారం రాత్రి ఆటో బోల్తా పడ్డ సంఘటనలో తీవ్రంగా గాయపడిన నంద కిషోర్(14) అని యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఏఎస్ఐ నాగభూషణం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని పెద్ద చిగులరేవు చెందిన నందకి షోర్ తన స్నేహితుల తో కలిసి ముదిగుబ్బ కు వచ్చి తమ స్వగ్రామం పెద్ద చిగులరేవు కి వెళ్తుండగా సిద్ధన్న గారి పల్లి సమీపాన ఆటో అదుపుతప్పి బోల్తా పడిందని, ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఆసుపత్రి వద్ద పేదలకు, ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు, అలాగే అంబేద్కర్ భవన్ వెనకవైపు ఉన్న గురు సదన్ ఆశ్రమంలో విద్యార్థులకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేసారు. ట్రస్ట్ సభ్యులు తిప్పారెడ్డి పల్లె గ్రామస్తులు .క్రీ.శే.లు ఉమ్మడి. నారాయణ రెడ్డి ప్రధానోపాధ్యాయులు 11 వ వర్ధంతి సందర్భంగా భార్య ఉమ్మడి పుష్పావతి,వారి కుమార్తెలు సరళా దేవి, రమాదేవి, శ్రీవాణి, శోభారాణి, సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమము చేసామన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి మాట్లాడుతూ.. పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడము ద్వారా పుణ్యం వస్తుందన్నారు. సంపాదించిన సంపదలో కొంత ధనం అవసరంలో ఉన్న వారికి వినియోగించడం గొప్ప విషయం. ఇవాళ ఆసుపత్రి వద్ద పేదలకు, విద్యార్థులకు మొత్తం 150 మందికి అన్నదానం చేయడము ఎంతో సంతోషంగా ఉందన్నారు. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్రహ్మణ్యం, సదాశివ లక్ష్మీనారాయణ, మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ చార్జీల నిలువ దోపిడీ ఆపాలి

# స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

### – సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలంలోని సిపిఎం ఆఫీసు నందు విద్యుత్ ఛార్జీల బారాలను ఆపాలని స్మార్ట్ మీటర్లు బిగింపు ఆపాలని సెకీ ఒప్పందాలను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ టిడిపి బిజెపి జనసేన కూటమి అధికారంలోకి వస్తే చార్జీలు పెంచబోమని తగ్గిస్తామని ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చారు ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు పగలగొట్టడం అని లోకేష్ బాబు కూటమి నేతలు పిలుపునిచ్చారు కూటమి ప్రభుత్వం మాట తప్పింది సంవత్సర కాలంలో కరెంట్ బిల్లులు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారు ట్రూ ఆఫ్ చార్జీలు సర్దుబాటు చార్జీల పేరుతో సంస్కరణలతో భాగంగా స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వాలు కోనుకున్నాయన్నారు ఆదాని కంపెనీ రాష్ట్రంలోని రెండు కోట్ల మంది



వినియోగదారులకు పాత మీటర్లు తొలగించి కొత్త స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నది అందులో భాగంగానే కూడేరు మండలంలోని గ్రామాలలో కూడా 1850 రూపాయలు చెల్లించి స్మార్ట్ మీటర్లు బిగించుకోవాలని బలవంతంగా కరెంటు ఆఫీస్ అధికారులు ఒత్తిడి చేస్తున్నారు అని వెంటనే స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కరీంసాబ్ మండల కమిటీ సభ్యులు మల్లికార్జున రాధాకృష్ణ పాల్గొన్నారు.

## ఆలస్యంగా వెలుగులోకి..

పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం కొడిగేనహల్లి ఏపీ ఆర్ ఎస్ స్కూల్లో విద్యార్థి క్రిమిసంహారక మందు పాఠశాల ఆవరణంలో సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పూర్తి వివరాల్లోకి వెళితే కళ్యాణదుర్గం నియోజకవర్గం కందూరుకి చెందిన మహేష్ బాబు ఏపీ ఆర్ ఎస్ ఎక్సెన్స్ స్కూల్లో టెన్త్ క్లాస్ చదువుతున్నాడు ఆగస్టు 3తేదీన తలనొప్పితో సొంత గ్రామానికి వెళ్ళాడు. 18న మంగళవారం మధ్యాహ్నం 1:30నిమిషాలు తనతో పాటు తెచ్చుకున్న క్రిమిసంహారకమందు సేవించి ఆవరణంలోనే కుప్పకూలిపోయాడు వెంటనే సిబ్బంది ద్విచక్ర వాహనంలో బయటకు తీసుకువెళ్లి వెంటనే ఆటోలో హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడంతో ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఏపీఆర్ఎస్ ఎక్సలెన్స్ స్కూల్ ఉపాధ్యాయుల నిర్లక్ష్యం ఇట్టే తెలిసిపోతుంది. ఎవరు వస్తున్నారు? ఎవరు వెళ్తున్నారు లోపలికి ఏమి తీసుకొని వస్తున్నారో గుర్తించే స్థితిలో లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది ,విద్యార్థుల పట్ల ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు ఉపాధ్యాయుల మాట తీరు విద్యార్థులను మానసికంగా




కుమిలిపోయేలా చేస్తుందా? విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా కోడిగేనహల్లి గ్రామానికి చెందిన మరో విద్యార్థికి చలికాలం కావడంతో అస్మతో ఇబ్బంది పడుతున్నాడు. విద్యార్థి తల్లిదండ్రులు రాత్రి సమయంలో తీసుకుపోవడంతో ఉపాధ్యాయులందరూ మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థికి ఆరోగ్యం బాలేదని ఏకంగా టిసి ఇవ్వడానికే సిద్ధపడ్డారు. తుది నిమిషంలో విద్యార్థి తండ్రితో లెటర్ రాపించుకొని స్కూల్లో ఉండటానికి వీలు కల్పించారు.

## తొలగించిన వికలత్వం పెన్షన్లు పునరుద్ధించాలంటూ సిపిఐ ధర్నా

తలుపుల, మేజర్ జనరల్ :సుదీర్ఘకాలం నుంచి తమకు వికలాంగుల ధ్రువపత్రాలు తమ వద్ద 100, 90, 80, 75 శాతం ఉన్న వికలాం గుల ధ్రువపత్రాలను క్షుణ్ణంగా విచారణ చేపట్టకుండా తొల గించడం శోచనీయ మని భారత కమ్యూ నిస్టు పార్టీ సిపిఐ, డిహెచ్పిఎస్ ఆధ్వర్యం లో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఎంపీడీవో నసీమాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాం గులు మాట్లాడుతూ తమకు ఏ పని చేతకాదని తమకు గత కొద్ది సంవత్సరా లుగా పెన్షన్లు లబ్ధి పొందుతున్నామని, ఉన్నఫలంగా పెన్షన్ తొలగిస్తే రోడ్డున పడా ల్సి వస్తుందని ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. కుమ్మరపేట, ఎగువ పేట చెందిన ఇద్దర మ్మాయిలకు పుట్టుక తో మూగ అలాంటి వారికి పెన్షన్లు తొలగించడం చాలా దారుణ మన్నారు. వికలాంగులు సకలాం గులను పెళ్లి చేసుకుం టే 50 వేలు ప్రభుత్వం తమకు బహుమతిగా అందించిందని అలాంటి వారి కూడా ఎలాంటి విచారణ చేపట్టకుండా పెన్షన్ తొలగించడం చేసిన వికలాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి తమ తొలగించిన విక లాంగుల పెన్షన్లు పరిశీలించి తమకు న్యాయం చేయాలని పలువురు వికలాం గులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎఫ్ జిల్లా కార్యదర్శి అంజన్ బాబు, సిపిఐ మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎల్వి రమణ, సిద్ధ య్య, ఖాదర్ భాష, బత్రేపల్లి వెంకటనా రాయణ వికలాంగులు పాల్గొన్నారు.



## టీబీ రోగులకు ప్రోటీన్ డైట్ అందజేత



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో లోలూరు క్రాస్ లోని కర్పూరం ఫ్యాక్టరీ వారి ఆధ్వర్యంలో పదిమంది టీబీ రోగులకు డాక్టర్ చంద్రకళ ఆధ్వర్యంలో పౌష్టికాహారం కిట్స్ అందించినట్లు టీబీ సూపర్వైజర్ ఉమాదేవి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబీ రోగులకు ప్రోటీన్ డైట్ శనగలు, కందులు, బెల్లం, శెనగవిత్తనాలు, నూనె ఫ్యాకెట్స్ వంటివి అందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు,ఎంఎల్ హెచ్ పి దివ్యభారతి, ఆశా కార్యకర్తలు,ఏఎన్ ఎంలు పాల్గొన్నారు.

## జనసురక్ష అవగాహన సదస్సు

కదిరి టౌన్, మేజర్ న్యూస్:కెనరా బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో మంగళవారం పట్టణం లోని నల్లగుట్ట వీధిలో మెప్మా టియంసి శివ కుమార్, సిసి మురళి సహకారంతో జన సురక్ష జన సురక్ష కార్యక్రమం పై అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ అబ్దుల్లా ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ వీర మారుతి మాట్లాడుతూ అర్హత కలిగిన పథకం ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన ప్రీమియం 20 రూపాయలు మాత్రమే ప్రమాదవ శాత్తు మరణిస్తే క్లెమ్ అమౌంట్ నామినీకి రెండు లక్షల రూపా యలు వస్తుందని అలాగే ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన ప్రీమియం సంవత్సరా నికి 436 రూపాయలు మాత్రమే 18- 50 సంవత్సరాల లోపు వారు అర్హులు సాధా రణ మరణం జరిగిన నామినీకి రెండు లక్షల రూపాయలు చెల్లిస్తారని తెలియజేశారు. అటల్ పెన్షన్ యోజన పథకాన్ని వినియోగిం చుకోవాలని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో బ్యాంకు సిబ్బంది బాలాజీ నాయక్, ఆర్పి ఉమా దేవి, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.